13097

శ్రీరస్తు.

స్తోత్రద్వయముతోఁగూడిన

# అచ్యుతానంత గోవింద శతకములు.

(ఇందు-శ్రీనృసింహ నవరత్నమాలికా స్తోత్రము, దశావతార స్తవము, అచ్యుతశతకము, అనంతశతకము, గోవిందశతకమును గలవు.)

ఇయ్యవి

శ్రీ. ఉ. వే., శ్రీమదద్దంకి తిరుమల సమయోద్దండకోలాహల
లక్ష్మీనృసింహకుమార తిరువేంగడతా...
లయ్యవారలుగారి...

రచింపఁబడి

శ్రీ. ఉ. వే., తిరుమల నల్లాన్ చక్ర...
శ్రీనివాసరంగాచార్య స్వామివారిచే

పరిశోధింపఁబడి

64

శ్రీవైష్ణవపత్రిక యందు
ప్రకటింపఁబడి
అద్దానినుండి
ఉద్ధృతంబులై

చీరాల, ది సర్క్ ప్రింటింగు వర్క్సుయందు
ముద్రింపఁబడినవి.

1935.

శ్రీరస్తు.

స్తోత్రద్వయముతోఁ గూడిన

# అచ్యుతానంత గోవింద శతకములు.

(ఇందు-శ్రీనృసింహ నవరత్నమాలికా స్తోత్రము, దశావతార స్తవము, అచ్యుతశతకము, అనంతశతకము, గోవిందశతకమును గలవు.)

ఇయ్యవి

శ్రీ. ఉ. వే., శ్రీమత్సిద్ధాంతి తిరుమల సమయోద్దండకోలాహల
లక్ష్మీనృసింహకుమార తిరువేంగడతాత దేశికాచార్యు
లయ్యవారలుగారిచే

రచింపఁబడి

శ్రీ. ఉ. వే., తిరుమల నల్లాన్ చక్రవర్తి పండిత
శ్రీనివాసరంగాచార్యస్వాములవారిచేఁ

పరిశోధింపఁబడి

శ్రీవైష్ణవపత్రిక యందుఁ
ప్రకటింపఁబడి
అద్దానినుండి
ఉద్ధృతంబులై

చీరాల, ది సన్ ప్రింటింగు వర్క్సునందు
ముద్రింపఁబడినవి.

1935.

శ్రీ.

# శుద్ధాశుద్ధపత్రిక.

| గ్రంథనామము. | పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| శ్రీనృసింహ నవరత్నమాలికాస్తోత్రము. | 4 | 15 | వర | పర |
| | ,, | 22 | గల | కలి |
| | 6 | 14 | మహాలి | మహాచ్ఛవి |
| దశావతారస్తవము. | 2 | 6 | పడి | నడి |
| | 3 | 2 | నొక్కుమ్మొ | నొక్కమై |
| | ,, | 24 | నిడిన ♦ యు | నిడినయు ♦ |
| | 5 | 13 | కజ్జల | నజ్జల |
| అచ్యుతశతకము. | 4 | 23 | నిరార | పరార |
| | 9 | 10 | రాజనే | రాజవే |
| | ,, | 19 | ప్రవి × ధృత | ప్రవి + ధృత |
| | 10 | 16 | వచ్చిక | నచ్చిక |
| | ,, | 20 | వెలుపాఁపి | వెలుఁబాపి |
| | 12 | 9 | కుణ | కణ |
| | ,, | 24 | సుర్కతులఁచ | మర్కతులఁబీచ |
| | 13 | 1 | గాజియుపెట్టుచు | గాజియుఁబెట్టుచు |
| | ,, | 21 | పరువడి | బరువడి |
| | ,, | 20 | క్రి | ఘ్రి |
| | 15 | 5 | సల్లగా | పుల్లగా |
| | 17 | 18 | వనీయు | మనీయు |

| గ్రంథనామము. | పేజీ | పంక్తి | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| అనన్తశతకము. | 3 | 2 | షరస | సరస |
| | ,, | 21 | తీక్ష్ణ | తీక్ష్ణ |
| | 5 | 14 | శుత్రు | శ్రుతు |
| | ,, | ,, | శ్రుతులు | శ్రుతు |
| | 7 | 6 | నెదనటంచు | నెడయటంచు |
| | 10 | 8 | యదృషమగున | యదృష్టమునన |
| | 13 | 20 | నిచ్చలం | నిచ్చలు |
| | 15 | 7 | గొలుంగ | నెలుంగ |
| | 18 | 9 | బలునాల్గు | బనునాల్గు |
| | ,, | 21 | నీదుపదల | నీదుపదముల |
| గోవిందశతకము. | 5 | 13 | నని | వని |
| | 10 | 15 | తత్త్వజ్ఞానో | తత్త్వజ్ఞో |
| | 12 | 16 | కుండునే | జాలదో |
| | 14 | 8 | కన్న | కన్నను |
| | 15 | 8 | వరుసనై నసతం | నెఱినై నసతం |
| | 17 | 20 | నెడ | నెద |



శ్రీమన్నృసింహాయనమః.

# శ్రీ నృసింహ నవరత్నమాలికా స్తోత్రము.

సీ. శ్రీరమణీ కుచ ♦ శ్రీగంధ సంవాసి
తోరసుండు సునాభి ♦ సారసుండు
పాణిపంకజధృత ♦ భాసుర సారవగ
సాధనుండు హితైక ♦ బోధనుండు
కరుణారసోద్వేల ♦ కమలదళాయత
లోచనుండు రుబంధ ♦ మోచనుండు
స్వాశ్రిత జనలోచ ♦ నాసేచనక దివ్య
దర్శనుండు ఖలౌఘ ♦ కర్శనుండు

తే. మందహాసాంచితాధర ♦ మధుర వదనుఁ
డుద్ధత హిరణ్యదారణో ♦ ద్యోగ నవ్య
రక్తకుంకుమ పంకాను ♦ షక్తమూర్తి
మనుజ సింహుండు మమువేడ్క ♦ మనుచుఁ గాత. ౧.

మత్తేభ కంద గర్భిత సీసము :—

అభవ సంసేవ్య ప ♦ దారవింద కరుణా
పాథోనిధీ దేవ ♦ పార మేశ
సుకవిసంస్తుత్యా య ♦ శోవిభాసుర జగ
త్కల్యాణ దానోత్సు ♦ కా యజేయ
త్రిభువనాధీశ ప ♦ రీభవాపహరణా
భూరి ప్రభావ స్ఫు ♦ రా ద్విపఘ్న
ప్రభవ సంతారక ♦ భాగధేయ విభవ
ప్రాప్యా ప్రసన్నప్ర ♦ భా మహేశ

తే. దుర్నిరీక్ష్య జనికారణాద్భుత ♦ మహిత లలిత
నలిననాభ మధుమథన ♦ నయగ్రహీల హృ
దయ శశిరుచిర శ్రితహిత ♦ దనుజనివహ
దలన తరుణ రవిరుచీ వి ♦ దారితార్తి. —౨.

గర్భమత్తేభము :—

భవసంసేవ్యపదారవింద కరుణా ♦ పాథోనిధీ దేవపా
కవిసంస్తుత్యయశోవిభాసుర జగ ♦ త్కల్యాణదానోత్సుకా
భువనాధీశ పరీభ వాపహరణా ♦ భూరిప్రభావస్ఫురా
భవసంతారక భాగధేయవిభవ ♦ ప్రాప్యా ప్రసన్నప్రభా.

గర్భకందము :—దుర్నిరీక్ష్యజనికారణాద్భుత
మహిత లలితనలిననాభ ♦ మధుమథన నయా
గ్రహీలహృదయ శశిరుచిరశ్రి
తహిత దనుజనివహదలన ♦ తరుణ రవిరుచీ.

సీ. బలిదైత్యు వాకిటఁ ♦ బడిగాపువై ప్రోవ
నేర్తువు మముఁ బ్రోవ ♦ నేరవా శౌరి
రక్షోధిపునిఁ జీఱి ♦ ప్రహ్లాదుఁ గృపఁ బ్రోవ
నేర్తువు మముఁ బ్రోవ ♦ నేరవా శౌరి
అన్నంబు రహి మెక్కి ♦ యవ్విదురునిఁ బ్రోవ
నేర్తువు మముఁ బ్రోవ ♦ నేరవా శౌరి
అన్నింటి కీవయ్యె ♦ యల పాండవులఁ బ్రోవ
నేర్తువు మముఁ బ్రోవ ♦ నేరవా శౌరి
తే. ఉత్తరా గర్భమధ్యమం ♦ దున్న శిశువు
నేరుతువు ప్రోవ మముఁ బ్రోవ ♦ నేరవా శౌరి
నేటిదా? సంశ్రితులఁ బ్రోచు ♦ మేటి బిరుదు
నీదు నెమ్మది సగమయ్యెనో ♦ నీరజాక్ష. ౩.

సీ. అబ్బవంకనఁ జుట్టు ♦ మా నీకు రవిసూనుఁ
గొలిమి నేలితి వైంద్రి ♦ నెడయఁ జేసి
అమ్మవంకనఁ జుట్టు ♦ మా నీకు రాక్షసుం
డలరి ప్రోచితి వన్న ♦ ననిని దునిమి
మామవంకనఁ జుట్టు ♦ మా నీకు గృధ్రరా
జు లలి నిచ్చితి విల్లుఁ ♦ జూరఁగొనగ
నాలి వంకనఁ జుట్టు ♦ మా నీకు మారుతి
కృపను జేర్చితివి కా ♦ గింట నంటి
తే. ఏమివంకని బలుగాకి ♦ నెంచి గాచి
తట్టి వంకలు నీకు మా ♦ కరయు లేద
టంచునో! మసవగు వంక ♦ లట్లుగా వ
టంచుఁ దలచితివో? మది ♦ నంబుజాక్ష. ౪.

సీ. వెఱపవనించుక నీదు ♦ వెడద కోఱలఁ గాంచి
వెలదిలేనవ్వొకు ♦ వెఱచినట్టు
లళుక నీఁగోముముడి ♦ నత్తు నెమ్మదిఁ గని
యతివ కన్నోను సైగ ♦ కళికి నటుల
తలర నీ బొబ్బరిం ♦ తల బరువడి విని
తరుణిలోఁగుఱ్ఱిక్కటుఁ ♦ దలరినటుల
జడియ నీదగు జడ ♦ ల్చుక్కఁ గనుంగొని
చానవేనలికి లో ♦ జడిసినటుల
తే. బఱవఁ గొప్పి న్నెత్తుటను దోఁగి ♦ వన్నెమీఱు
నీదు బలువాఁడి గోరుల ♦ నీటుఁ జూచి
యలరుఁబోఁడుల నునుమేన ♦ నంటి మిగుల
వఱలు నెలవంకలకు వడిఁ ♦ బఱచి నటుల. ౫.

సీ. వైనతేయగరున్న ♦ భస్వన్నినాద సం
మిలిత శంఖ ధ్వను ♦ లెసలగవలయు
వరదుర్నిరీక్ష్య ప్రి ♦ భాభాసమాన సు
దర్శనం బెలమిని ♦ డాయవలయు
శయసముజ్జ్వల శంఖ ♦ చక్రిలు వృత్త దం
ష్ట్రాస్యులు భవదీయు ♦ లలరవలయు
వనరుహావాసిని ♦ వక్షస్థలంబున
వఱల విచ్చేసి నీ ♦ వరయవలయు
తే. తనువు వీడెడి వేళ నీకె ♦ దలఁపఁ దలఁపు
గలగినను గల్గకున్నను ♦ గరము వేడ్కఁ
బ్రోవుమని నేఁడె వేఁడితి ♦ దేవదేవ
నఖవిదళిత దనుజసింహ ♦ నారసింహ. ౬.

స్రగ్విణీ భుజంగప్రయాతా ద్రుతవిలంబిత గర్భిత సీసము :—

హితతమస్వాశ్రితా ♦ భీష్టదా శర్వసే
వ్యాకృతీడ్యా పతం ♦ గాధిరోహ
మధుహర విశ్రుతా ♦ మ్నాయగా విశ్వరూ
పా బుధాగ్ర్య కృపా ♦ ప్లావితాత్మ
అభిరామ సుశ్రుతా ♦ ద్ధాత్మకా సూరిసు
వ్యక్తభాసా పరాం ♦ బరనివాస
యమివరప్రశ్రితా ♦ ధ్యాత్మ తత్త్వ ప్రసి
ద్ధ ప్రభావా సదా ♦ తన ముకుంద

తే. సరసిజాసన సన్నుత ♦ సాధుపాల
పరహిరణ్య విపాటన ♦ పాటవాఢ్య
శరభ దుర్మద సాదన ♦ శర్మదాన
నరహరీ! నయనందిత ♦ నారదాద్య. ౨.

గర్భ స్రగ్విణీ :—స్వాశ్రితాభీష్టదా ♦ శర్వసేవ్యాకృతీ
విశ్రుతామ్నాయగా ♦ విశ్వరూపా బుధా
సుశ్రుతాద్ధాత్మకా ♦ సూరిసువ్యక్తభా
ప్రశ్రితాధ్యాత్మ తత్త్వ ప్రసిద్ధ ప్రభా.

గర్భ భుజంగప్రయాతము :—

శ్రితాభీష్టదా శర్వ ♦ సేవ్యాకృతీడ్యా
శ్రుతామ్నాయగా విశ్వ ♦ రూపా బుధాగ్ర్య
శ్రుతాద్ధాత్మకాసూరి ♦ సువ్యక్తభాసా
శ్రితాధ్యాత్మ తత్త్వ ప్ర ♦ సిద్ధ ప్రభావా.

గర్భ ద్రుతవిలంబితము :—

నగసిజాసనసన్నుత ♦ సాధుపా
పర హిరణ్య విపాటన ♦ పాటవా
శరభ దుర్మద సాదన ♦ శర్మదా
నరహరీ! నయనందిత ♦ నారదా.

సీ. జఠరాంతరస్థిత ♦ జగదండ నివహంబు
దంష్ట్రలఁ బ్రతిఫలి ♦ తంబుగాఁగ
ప్రవికట భ్రూకుటి ♦ ప్రచుర తమిస్రంబు
లోచనారుణదీప్తి ♦ లోఁగొనంగ
చంచలాభీల జి ♦ హ్వాంచల రోచులు
కఠినసటాంశులఁ ♦ గలసి వెలుగ
ఖరతరనఖర రే ♦ ఖా ప్రతిభాసిత
స్వప్రతిబింబముల్ ♦ చక్కఁ జెలఁగ
తే. నిజతను మహావిచ్ఛటా ♦ నిర్జితేంద్ర
జాలభాసిత సప్రపం ♦ చ ప్రపంచ
దర్శన విమూఢ మానస ♦ దైవతముగ
మనుజహర్యక్షతనుఁ దాల్చు ♦ మహితుఁ గొల్తు. ౮.

సీ. ద్యుమణికోటి ప్రభా ♦ దుర్నిరీక్ష్యాత్మది
వ్యప్రభాభాసితా ♦ శాంతరాల
ముజ్జ్వలజ్వాలస వి ♦ ద్యుజ్జ్వాలికాజాల
జాజ్వల్యమాన స్ఫు ♦ రత్స్ఫులింగ
మావిర్భవద్భయ ♦ దాట్టహాసారవ
శ్రవణ దిఙ్నాగాసు ♦ ర ప్రపంచ

మంచితభ్రుకుటి దం ♦ ష్ట్రాగ్నిలలోచన
త్రియమురాళోక వ ♦ క్త్రికములంబు

తే. నైన దివ్య సుదర్శనం ♦ బధిగమించి
నాల్గుచేతులఁ జక్రముల్ ♦ నల్వుమీఱ
దివిరి యోగాసనంబునఁ ♦ దేజరిల్లు
దివ్య నరసింహు నినుఁ బ్రణు ♦ తింతు భక్తి. ౯.

చ. సరసిరుహాక్ష యేవరుసఁ ♦ జక్కఁగ నీ నవరత్నమాలికన్
గరమురుదారఁ గూర్చునటు ♦ గానొనరించితొ యీజడాత్ముచేఁ
గరుణదలిర్ప నావరుసఁ ♦ గైకొని బ్రోవుము సంశ్రితార్తిని
ర్వారణ నృసింహ దారితహి ♦ రణ్య శరణ్యవరేణ్య మాధవా.

శ్రీ నృసింహ నవరత్న మాలికా స్తోత్రము

సమాప్తము.



శ్రీమతేహయగ్రీవాయనమః.

# దశావతారస్తవము.

## సీసపద్యములు.

౧. ఇమ్ముత్రై కరుణాబ్ధి ♦ తమ్ముగ్రై విరియు కెం
దమ్ముత్రై కనులు ♦ ప్రేమమ్ముఁ గురియ
సుందమ్మై తొంగజేని ♦ చందమ్మై త్రిభువనా
నందమ్మై నెమ్మోము ♦ చిందఁ గళల
సమ్ముగ్రై ఘోరతుం ♦ సమ్ముత్రై వజ్రసా
రమ్ముగ్రై మీసలు ♦ చిమ్మ రిపులఁ
జండమ్మై విదలితా ♦ జాండమ్మై జయ కేతు
దండమ్మై పుచ్ఛకాం ♦ డము చెలంగఁ
ప్రళయసమయసముద్వేల ♦ భయదజలధి
నిరవధివిహారసంభ్రమ ♦ నిరుపమాన
దివ్యపాఠీనమూర్తివై ♦ దితిజుఁ ద్రుంచి
నిగమముల నుద్ధరించిన ♦ నిపుణు నెంతు.

౨. దైవతప్రవరుల ♦ దానవశ్రేష్ఠులఁ
దచ్చెడివాంఛఁగాఁ ♦ దగ నొనర్చి
మహీధరరాజమౌ ♦ మంధరమును వేడ్క
మంథదండముఁ జేసి ♦ మహితశక్తి
వాతాశనాధీశు ♦ వాసుకి నేర్పుమై
వాటంపు త్రాడుగా ♦ వడిఁ దనర్చి
జలధిరత్నంబునాఁ ♦ జను పాలమున్నీటిఁ
జాలిన కడవగఁ ♦ జక్క నలిపి
మొనసి వెన్నున నులఁదాల్చి ♦ మున్గకుండ
నగ్రహస్తంబునను దల్ల ♦ కణఁచిపట్టి
యబ్జవాసినియును సుధ ♦ నబ్బకొనిన
జరఠకమఠస్వరూపుని ♦ సారె నెంతు.

[ అచ్చ తెలుఁగు. ]

3. కొమ్మునఁ జదియంగఁ ♦ గుమ్మిన రేఁచుని
ప్పుక జాళువాకొండ ♦ పొరిఁగరంగ
నిక్కజడల్ చక్క ♦ నిగుడింప నడరు నీ
వలిడాక నెమ్మొగు ♦ ల్వలను కొరుగ
పాళిమై మున్నీట ♦ నట్టిట్టు పొరలిన
నీరెల్ల కలఁకలై ♦ నింగి కెగయ
మొనసి యొక్కొక్కపరి ♦ మోకరించి యొకింత
గురువెట్టఁ బ్రొఁబల్కు ♦ కొనలిడంగఁ
గోరయును మల్లియును జేరి ♦ కొమరుమిగులు
తేఁటిలేమయొ నామంటి ♦ తెలవ గ్రాల
మున్ను రక్కసుఁ బొరిగొన ♦ మొక్కలమున
ముట్టెమొకమైన నిను లలి ♦ మ్రొక్కుచుందు.

౪. స్తంభంబు దనుజను ♦ ర్దంభంబు శౌర్యసం
రంభంబు నొక్కుమ్మె ♦ వ్రక్కలింప
పాపమ్ము దుష్టావ ♦ లేపమ్ము విబుధసం
తాపమ్ము వడి నొక్క ♦ తఱిని దీర్పఁ
గారుణ్యమును గోప ♦ తారుణ్యమును స్వసా
ధారణ్యమును విశ ♦ దమ్మునర్ప
విక్రమ మ్మఖిలాస్త్ర ♦ పక్రమమ్ము నతావ
నక్రమమ్మును భువ ♦ నమున నెరప
నిజపదసమాశ్రితోక్తిని ♦ నిజము సేయఁ
క్రొత్తుణాంబులఁ దీక్ష్ణదం ♦ ష్ట్రికలతోడ
వజ్రనఖములు బరువడి ♦ వాడిమీఱ
మనుజసింహాకృతిని దాల్చు ♦ మాన్యుఁ గొలుతు.

౫. ఎల్లర కెల్లపు ♦ డెల్లకోర్కెల నిచ్చి
నేఁడొరు నెటు వేఁడ ♦ నేర్తు ననియొ
యూదనాప్పత్తి బ ♦ ల్కి చంజులకుఁ గాలు
పఱచునన్ బలుచింతఁ ♦ బనటనొక్క
ఎటువంటివాఁడైన ♦ నెనయుఁ గష్టంబుల
సుఖముల ననుచొప్పుఁ ♦ జూపనొక్క
ఎల్లపు డొకవహి ♦ నెవనికి జనుగంగ
నేరదంచు హితంబు ♦ నేర్పనొక్క
సిగ్గుచే గాత్రములలోనఁ ♦ జేరినటుల
పొట్టివడుగయి క్రిందికి ♦ మెట్టి బలినిఁ
దివిక్రమంబుల జగముల ♦ నాక్రమించి
యింద్రునకు వేడ్క నిడిన ♦ యుపేంద్రుఁ గొలుతు.

౬. తొలువొల్ల నెవ్వాఁడు ♦ తొలుబుట్టువులనల్ల
చవి పరశ్వధముకుఁ ♦ జక్కఁ జూపెఁ
ద్రోసి యెవ్వఁడు కార్త్య ♦ నాసన్నుఁ బరశువు
దల్లికుత్తుకనల్లఁ ♦ ద్రావఁజేసెఁ
గార్తవీర్యుని భుజా ♦ గర్వంబు వడిఁబాపి
యెఱఁజేసె నెవ్వాఁడు ♦ పరశువునకు
రాజుల నెత్తురుఁ ♦ ద్రావించి పరశువు
గల్లునఁ దేఁపించె ♦ గరిమ నెవఁడు
రాజపర్వతనిస్సర ♦ ద్రక్తపూర
పూరితశమంతపంచకం ♦ బునను దోఁగి
యెవఁడు పిత్రుతర్పణ మొనర్చె ♦ నింపుమీఱ
నతని భృగువంశమండను ♦ నభినుతింతు.

౭. తల్లిదండ్రులు లేక ♦ తడవాడి నెయ్యది
దశరథుఁ దండ్రిగాఁ ♦ దలఁచె నెవఁడు
మునుల వెంబడిఁ బడి ♦ మునుకొని యుల్లాడి
జనకజ జాయఁగాఁ ♦ గొనియె నెవఁడు
వనములఁ ద్రిమ్మరి ♦ వనట బొమ్మరవోయి
కోఁతి ననుంగుఁగాఁ ♦ గోరె నెవఁడు
జలనిధి వడిదాటి ♦ చని యగ్రజులఁ దుంచి
యనుజున కిడె రాజ్య ♦ మరిత నెవఁడు
అనుఁగుతమ్ములు కొలువఁగ ♦ నతివఁ గూడి
యిలఁ బదునొకండువేలేఁడు ♦ లేలె నెవ్వఁ
డిడుముల నెవండు పోకార్చి ♦ యిడు శుభముల
నతని రఘువంశమండను ♦ నాశ్రయింతు.

౮. ఎవ్వాఁడు కిన్కమై ♦ నిభపురి సురనదిఁ
ద్రోయంగ నుంకించె ♦ దోర్బలమున
నెవ్వాఁడు క్రీడింప ♦ నేచినవడిఁ దను
డాయంగ రప్పించెఁ ♦ దరణితనయ
నెవ్వాఁడు తనుఁగాంచి ♦ యుగిలించిన కళింగు
బంట్లు దుల్లగ మోది ♦ పనిచె దివికి
నెవ్వాఁడు వీకమై ♦ నెదిరిచి రిపుల లాం
గలమునఁ బెనచి రో ♦ కట నడంచె
నధిగతకకుద్మికన్యాము ♦ ఖారవింద
వాసపరిమలమదిరాధ ♦ వాసితాస్య
పంకరుహుఁ డెవ్వఁ డవ్వానిఁ ♦ బ్రబలు వేడ్కఁ
బ్రస్తుతు లొనర్తు బలభద్రు ♦ బహులభద్రు.

౯. ఒకతె చన్నవఁ బట్టి ♦ యొకతె కజ్జల మెట్టి
యొకతె చెక్కులఁ జీటి ♦ యొకతెఁ గేరి
యొకరితేఁ గనుఁగీటి ♦ యొకరితె గహిమాటి
యొకరితె పైనంటి ♦ యొకతె గెంటి
యొకతె కోక సడల్చి ♦ యొకతె పోక నదల్చి
యొకతె క్రొవ్వోద వీడ్చి ♦ యొకతె నీడ్చి
యొకతె వాతెర నొక్కి ♦ యొకతె పేరెదఁ జొక్కి
యొకతె సిగ్గడలించి ♦ యొకతెఁ బొంచి
యొకతెఁ గికురించి యొకరితె ♦ నూరడించి
యొకతెఁ గౌఁగిటఁ జేరిచి ♦ యొకతెఁ దేర్చి
యన్నిటఁ బ్రబుద్ధుఁడైన యా ♦ చిన్నికృష్ణు
బాళి మదినెంతుఁ బలుమరుఁ ♦ బ్రస్తుతింతు.

౧౦. శ్రుతిత్యాగమాదిసం ♦ చోదితధర్మంబు
పారిసాదలుకు వెను ♦ పోటుగాఁగ
నెలమిఁ బెద్దలఁ గన ♦ నేమ రేగుటన్న న
య్యాది యెల్లరకును జు ♦ క్కాసుగాఁగ
వివిధజగద్వ్యాప్త ♦ విష్ణుకథాసమా
కర్ణన షష్ఠాష్ట ♦ కంబుగాఁగ
భవదీయదర్శన ♦ భాగ్యమొందుట గల
వారికి నైధన ♦ తారగాఁగ
మించుకలికల్మషంబున ♦ మ్లేచ్ఛులైన
ఖలులఁ బొరిగొనఁ గరమున ♦ ఖడ్గమూని
లలితతురగాధిరోహక ♦ లాఘవలత
నలరు కల్క్యాత్మఁ బరువడి ♦ నభినుతింతు.

తే.గీ. ఏడమూరునిచే రచి ♦ యింపఁజేసి
రవణమించు దశావతా ♦ రస్తవమ్ము
నెలమిఁ జేకొనె నాశ్రిత ♦ సులభవృత్తి
నేవఁడో యవ్వాని మనమున ♦ నెంతు నెపుడు.

దశావతారస్తవము

సమాప్తము.

శ్రీమతే రామానుజాయనమః.

# అచ్యుతశతకము.

## చంపకమాలలు.

౧. సిరియును భూమి నీళలును ♦ జేరువఁ జేరిభజింపుచుండ నో
క్కరితెనుఁ జుంబనాంచితను ♦ ఖంబున వేఱొకతెఁ భుజాగ్రసం
గ రసరతిఁ మఱొక్కతెను ♦ గారవమొప్పఁ గపోలపాలికా
కరపరిమర్శనిర్వృతిని ♦ గన్కనిఁ దేల్చెదుగాదె యచ్యుతా!

౨. ఒకపరినిన్ను సంశ్రయణ ♦ మొప్పఁగఁ జేసినవారికెల్ల నీ
వకపటశీలతఁ స్వలఘు ♦ తాంచితగౌరవముల్ దలంపకే
సకలము సమ్మదమ్మునను ♦ సంఘటనంబొనరింతు వీప్సితం
బిక నెఱిఁగింపఁగావలయు ♦ నే? యఖిలజ్ఞున కెందు నచ్యుతా!

౩. మెడకొక చీటిఁగట్టి నిను ♦ మేనమఱందివటంచు బాండవుల్
కడువడిఁ బంపరే తమదు ♦ కర్జముకై కురురాజుపాలికిఁ
బడుచును లేచుచుఁ రహిని ♦ బర్వవె నీవలనాఁడు నేఁడు నె
య్యుడఁదగుఁగాదె నీకిదియ ♦ మెన్నితెరంగులనైన నచ్యుతా.

౪. మరునకునగ్గమైయకట ♦ మానినిపాదములందువ్రాలుచో
శిరమునదాఁచినన్ మదిని ♦ సిగ్గొకయించుకలేక పాదముఁ
గరమునఁబట్టి మాటికిని ♦ గారవమొప్పఁగ నెంతనొచ్చెనం
చరసెడి నీదుపౌరుషమె ♦ యబ్బురపాటొనరించు నచ్యుతా.

౫. చెలియలి నేకతంబునను ♦ జిష్ణునకుం జెరహిం దార్చి యల్లనన్
పోలఁధరుఁ గన్నుఁ బ్రామి తగ ♦ నందర వేగికురించినట్టి నీ
బలితపుదంభకౌశలముఁ ♦ బల్కుదు నాశ్రితపాక్షికత్వముం
దలఁచిన నీరొనర్పదె మ ♦ నంబులఁ బాలురకేని నచ్యుతా.

౬. సరసిరుహాసనాద్యమర ♦ సత్తమమౌళిదురాపకల్పభూ
మిరుహనవప్రవాళరుచి ♦ మేదురభవ్యభవత్పదద్వయీ
పరిచయమియ్యెడం బెరటఁ ♦ బండిన వేలుపుమ్రానుగాఁగ నీ
వరమరలేనికూర్మి మము ♦ నారసి బ్రోతువుగాదె యచ్యుతా.

౭. జలధిసుతాకరాంబురుహ ♦ సంవహనోచితసౌకుమార్య ము
జ్జ్వలహరిచన్దనాభినవ ♦ పల్లవరాగమహాభిరూప్య ము
ల్లలితరణత్పదాంగదక ♦ లస్వనసుశ్రుతివిశ్రుతంబునై
యలరుభవత్పదద్వయము ♦ నంటిన పేర్మిఁ గొల్తు నచ్యుతా.

౮. దధిరవశిక్షితాభినవ ♦ తాండవ మబ్ధిసుతాస్తనాగ్రగా
భ్యధికవిమర్దసమ్మిలిత ♦ పాటలిమంబు జగత్త్రయంకరం
బధిగతదాత్యదోహల మ ♦ నారతసంశ్రితరక్షణక్షమా
బుధితజలస్థలంబునయి ♦ పొల్చు భవత్పదయుగ్మ మచ్యుతా.

౯. కురుకులపాంసనుల్ కొలువు ♦ కూటమునం దనవల్వ నూడ్చుచో
నరుదుగ నీదు పేరుఁ గొని ♦ నంతనె యాద్రుపదాత్మజాతకు
చ్చెరువుగ నక్షయంబులగు ♦ చీరలు నేకురె నీవు దవ్వుగా
నరిగిననైనఁ గావఁగల ♦ డోరసి నీదగునామ మచ్యుతా.

౧౦. కరివరునార్తనిస్వనము ♦ కర్ణపథంబు సోఁకఁగ వచ్చుచోఁ
గరమనురక్తిఁ గాచుటకుఁ ♦ గాఁ బరువెత్తిన నాటిసంభ్రమం
బరుదొనగూర్చు నాశ్రితుల ♦ నర్థిఁ బ్రోవఁగ నీదుపేరురం
బిరపుగఁ జేసికొన్న యెలు ♦ యందర కైనను గాని యచ్యుతా.

౧౧. చలమున నీటమున్గి వెలి ♦ జన్నిదమ్ముం దవిల్చించి వేళ్ళిలుల్ఘ
నుతిమిన్నగాని ముక్కుతుద ♦ నొచ్చుటకన్నను ఫేళుగానరా
దెలసినకూర్ధి నీకిడిన ♦ మెంగిలిపండులనైన మెక్కగా
వలతివిగాదె నిన్నెలియ ♦ వచ్చునె యేరికినైన నచ్యుతా.

౧౨. తలఁపున నీకు నెయ్యది ము ♦ దంబొనగూర్పఁగఁ జాలు దాన్ని
య్యాల సుకృతంబటండ్రు బుధు♦ లెల్లరు నింతకు వేఱు దుష్కృతం
బులుకఁగ నేటి కిందులకు ♦ నొందు తెలుంగున నీదు భక్తవ
త్సలబిరుదంబుఁ జిత్తమున ♦ సంస్మరణంబొనరింతు నచ్యుతా.

౧౩. వలసినచొక్కమీరియగర ♦ వంతయుఁగానక చేత వృద్ధఝు
ల్వెడలగఁబంపుచొనచొటు ♦ వెల్వడి తూరాధలమిన్న వ్రాలిన
ట్లలజడిగొన్న విప్రునకు ♦ నవ్వెలచేడియఁగ్రాత్స నీదుకొం
దళుకుపసిండికోరఁగృపఁ ♦ దక్షిణ మిచ్చితిగాదె యచ్యుతా.

౧౪. తపములెవంబుతానమువి ♦ తానకుదానముధాన మింద్రియమ్మా
భ్యాపరమమభ్యాపాశమమ్ము♦పూర్తమపూర్తముగాదెయిదర్ధ
దపములకుం దపంబవలు ♦ తానకుకుం దగుతానవతా నినుణ
రపమున నెత్తుదిం నిలుప ♦ శాక తలంకెడివాని కచ్యుతా.

౧౫. ఘనుఁడవు నీకొదుండొసఁగఁ♦గా గ్గలంకుట్టివి ఝెంధుగానరా
వనితము నవాప్తకామువవ ♦ టంచు బుధాగ్రగులెల్లవేళలఁ
బనివడి భేర్కొన్వొనియుఁ ♦ బమ్మిన నేద్కొ భజింపఁగోరి మ
ద్ఘనకలమ్మంబుసాపముననుఁ♦గానిడితిఁ గరుణింపు మచ్యుతా.

౧౬. కలుషములెల్లబుచ్చి ఫినుఁ ♦ గానఁగ రమ్ముని పల్కినంత సొ
ర ఆశుపాతల్మాదిం గల్గి ♦ రాపడి ధర మెఱుంగ కందులఁ
గాలిపవిషాంరు నెమ్మదిని ♦ గాంచఁ దలంచిన చేఁగ లక్షం
బులు చనె నెట్లు గాంచు♦ముణ్ణ రక్షంబున నిల్చు నచ్యుతా.

౧౭. అఱుదుగఁ దోఁచి యెల్లరకు♦నాశ్రయణీయ మనోహరాకృతిన్
దురితముతోడ రష్టనుచుఁ ♦ దొరపుబేర్మిముడి నానతిచ్చినన్
గరమనురక్తి నిన్నుఁగనఁ ♦ గాంక్ష యొనర్పరుగా నిరూఢ ని
ర్భరనిజమోహ నిత్యపరి♦భావితులై యకృతాత్ము లచ్యుతా.

౧౮. కలికలిలస్వభావు లిలఁ ♦ గర్మఫలంబుఁ బరిత్యజింపఁగా
నలఘుతరాజ్ఞ నీవిడిన ♦ నయ్యుపసర్గకు సార్థకత్వ మె
ట్లలవడె నంచుఁ గర్మముల ♦ నంకిలిలేక పరిత్యజింతు రీ
కలఁకువఁ దేర్పఁగా వలను♦గాదొకొ కొండొక యోనినచ్యుతా.

౧౯. తనుఫలదంబు కర్మమని ♦ తావిడనాడినఁ జెల్లుటెట్టు ల
య్యనఘులుపూర్వసూరులిటు♦లారసి గన్గొనఁజాలకొక్కొ తా
రనయము కర్మనిష్ఠులగు ♦ టద్దిర నీదగునానతిన్ శిరం
బునఁ గదియించుటొప్పనుచు♦బుద్ధిఁదలంచియొగాని యచ్యుతా.

౨౦. నొడువఁగఁ జుల్కనౌనెకద♦నోరొక యించుక నొవ్వఁజేయ దే
వ్వడుపున నాల్కకుం జవుల♦వారిగఁ గూర్చుచు నెల్లవేళలన్
దడయక నెమ్మదిం దలఁపఁ ♦ దల్లడపాటొనగూడఁ జేయ దే
బడలికనైన మాన్పు వసు ♦ వర్ణభవన్మనురాజ మచ్యుతా.

౨౧. వలదు సదావగాహన మ ♦ వార్యతుషారజలాపగోర్ములన్
వలదు పదప్రచార మతి ♦ వక్రపథాటవికస్థలంబులన్
వలదు నివాస ముగ్రతర ♦ పర్వతసాను గుహాంతరంబులన్
వలదు పరిశ్రమంబు వసు ♦ వర్ణమనుస్మృతిశీలి కచ్యుతా.

౨౨. ఎఱుఁగఁ దపంబు మున్నగున ♦ హీన కృతిప్రకృతి ప్రణిష్ఠితం
బెఱుఁగ శ్రుతీతిహాస సము ♦ దీరిత చారుతరార్థ నిర్ణయం
బెఱుఁగ నిరూఢ భక్తిభర ♦ హృద్గతి యోగచిరార్థ దర్శనం
బెఱుఁగఁగఁ దే ప్రపత్తిపథ♦మెవ్విధిఁ గాచెదొ నన్ను నచ్యుతా.

౨౩. అవతరణంబు లెల్లెడల ♦ నర్థినొనర్చుట తావకాశ్రిత
ప్రవరుల కప్పటప్పటికిఁ ♦ బాటిలు పాటులనెల్లఁ దీర్చి బో
ము వలను వేడ్క గన్పఱచు ♦ చొప్పగుఁగాని మఱొండుగాదు గా
న వలచి నిన్నె ప్రాపుగఁగొ ♦ నం గమకించితి నిప్పుడచ్యుతా.

౨౪. చిపిటము లించుకంత తన ♦ చెంగునఁ గట్టుక నిన్నుఁగాన వ
చ్చుపుడమివేల్పుమానసము ♦ చొప్పడఁగాంచి యెదుర్కొనంగనే
గి పిడికెడందులంగొని యొ ♦ గిన్మరలం గొనఁబోవ నీదు కే
లపుడటుబట్టి కల్మిచెలి ♦ యాపిన యీవిఁ దలంతు నచ్యుతా.

౨౫. మఱచితి నిన్ను నీదుమహి ♦ మంబుల నీదగు వానిగా ననున్
మఱచితిఁ ద్వత్పదాశ్రితుల ♦ మాన్యుల సూరుల మద్ధితైషులన్
మఱచితి సాధుకృత్యముల ♦ మానక చేసెడి యట్టితీరులన్
మఱచితి నైననిప్పు డెటు ♦ మన్ననఁగాచెదొ నన్ను నచ్యుతా.

౨౬. కొలిచితి నన్యదైవములఁ ♦ గూరిమి నామది శంకదక్కి వే
వలచితి నన్యభామినుల ♦ వాలికచూపులకోడి యేత్తెఱన్
దలఁచితి నన్యవిత్తముల ♦ దారుణవృత్తిఁ బరిగ్రహింపఁగా
నిలచితి నానవో నిపుడ ♦ నీయెదుటన్ వెఱపేది యచ్యుతా.

౨౭. ప్రకృతియు నిత్యమాత్మయును ♦ బాయఁగరానిది కర్మమెట్లు వి
ప్రకృతముగాఁగ నోపు నిటఁ ♦ బ్రాకృతమొంతయుఁ గర్మనిష్ఠచే
వికృతులఁ గాంచికాంచి పరి ♦ వృద్ధి వహించు నెకాని మాయ వి
ప్రకృతులఁజేసి మమ్ముఁగొని ♦ పల్లఱు నాడెదుగాదె యచ్యుతా.

౨౮. కడఁకఁ గృపారసంబొలుకు ♦ కన్గొన చూపొకయింత నాపయిన్
గుడికొనఁ జేయఁగాఁ దలఁపు ♦ గూడదు నీకిఁక నేమిసేతు ని
న్నెడ వెడనాడ నాకగు నె ♦ వెఱ్ఱికి వేయివిధంబులంట నీ
యెడ నిజమా యెనాదువిధి ♦ యెట్లుగనున్నదొ కానిమ్మచ్యుతా.

౨౯. కలుషములున్నఁ గావనని ♦ గట్టిగ మున్నె యుగంగఁ బల్కినన్
గలుషములెల్ల బాయుఁదగు ♦ కర్జములన్ గరమర్థిఁ జేయుమే
కలుషములున్న నేనయినఁ ♦ గాచెద నన్ శరణంబు గోరువా
రల నని సింధుతీరమున ♦ రచ్చనసం బనియేమి యచ్యుతా.

౩౦. ప్లవగులగోష్ఠిఁ బల్కనల ♦ పల్కుల కేమిటయుఁ బట్టు గల్గదం
చో వనధివీచిఘోష నవి ♦ సోకవటంచునో యేరివీనులన్
గవు డెదబూని నన్నిపుడు ♦ గావకయుండిన మిన్నకుందు నే
తివిరి నినుం బదింబదిగఁ ♦ దేఁకువ అవ్వాకుఁదేక యచ్యుతా.

౩౧. అనవరతంబు నాశ్రితుల ♦ నర్తిలి బోఁచి గడించువాసి నీ
వని మొనఁగ్రిందుపైబడియు ♦ హాంయుసురారులఁద్రుంచియైనఁ జే
కొనఁగలవేజయుం బెటుల ♦ గొంటివొ యారయుమీవ పూర్వసూ
రి నివహశాసనంబడరి ♦ రేపవలానినఁ గాక యచ్యుతా.

౩౨. తటుకున నా కుచేలునకుఁ ♦ దప్పక సంపదలారకిచ్చితే
యటమటలేక చెప్పుమిపు ♦ డారజమున్ మది నొంచితేని నీ
వటుకుల కేల యాసపడి ♦ యబ్బుకొనం దలకొంటివంత కే
లటువలె బట్టి కర్తిచెలి ♦ యాఁపఁగ నేమి కతంబొ యచ్యుతా.

౩౩. అడుగకయున్న నన్నుమిడ ♦ దర్మయు నన్నటు లిప్పుడేను ని
న్నడిగితి నెల్లభోగముల ♦ నాత్మహితంబుల నిష్టటంచు నీ
వడుగక యున్న నీయఁగల ♦ వంచు నెఱింగియు నాత్రమొప్ప ని
న్నడుగుట వంచనంబనుచు ♦ నచ్చలమూనకు మాత్మ నచ్యుతా.

౩౪. అడుగకమున్నె కావఁ గర ♦ మర్థిఁ గడంగెడి నీవు నిప్పుడే
నడిగినఁ గావకుంటయె ♦ యర్హ్వమటంచు మదిం దలంచితే
యడుగుఁ గదల్పనీయ నిఁక ♦ నల్గిన నేమయినన్ దిరంబు ని
న్నెడపక ప్రోవఁగా నభయ ♦ మిచ్చితి నంచను దాఁక నచ్యుతా.

౩౫. గ్రహబలమేమొకాని బలు ◆ కల్లరివైనను నిన్ను పేర్కొనన్
రహిఁ బరువెట్టునామనము ◆ రట్టడికోర్తుపు కాని లోకసం
గ్రహమునకైన ధర్మమునఁ ◆ గట్టుపడం గమకింపవివు నీ
వహిఁ గనువారు నిన్ననను ◆ వావిరి గెలిమొనర్తు రచ్యుతా.

౩౬. జగముల నేలఁగావలయు ◆ చక్కని ధైత్తుల వెట్టు నేర్పుఁగా
నగు మొఱకంపు గొల్లనికి ◆ నప్పుడుగాదిపుడైన నాపుపా
ల్పుగబుగపల్పు నెమ్మయిన ◆ పూర్వపురూపము లెన్ని దాల్చినన్
దగుగతి వేఱులేక నినుఁ ◆ దప్పక గొల్తుమొకాని యచ్యుతా.

౩౭. అరయఁగనూరుపేరుకొల ◆ మగ్గముగాదొక యించుకేనియున్
బెరయదుగా గుణంబు నిను ◆ బేరజపుం బసులన్న నెన్నియే
నరమరలేక చేసితివి ◆ యాలికి మ్రొక్కితివిట్టి నీవు నే
నరుసను మన్నసల్పుడయు ◆ వచ్చుమదిం దిలకింపు మచ్యుతా.

౩౮. అవిరత యోగనిష్ఠ హృద ◆ యాంతరసీమ వసించునాఁడు నీ
వవిరల కల్పవారిధి మ ◆ హావటపత్రమునన్ బరుండు నాఁ
డవిదితవృత్తి మాతృజఠ ◆ రాంతర మిమ్ముగఁ గొన్ననాఁడు నే
నరుసన నుంటివో తెలియఁ ◆ జాలనె టక్కులికేటి కచ్యుతా.

౩౯. తనరిన వేడ్క నీదు తలి ◆ దండ్రులు వెట్టిన వెన్నపాలుచా
లనికతనన్ వ్రజాంగణముల ◆ న్ జొరఁబాటి కడంక ముచ్చిలిం
చిన నెయి పెర్గు మీఁగడయుఁ ◆ జిత్తమెలర్పఁగ నారగించి పెం
చిన మనుబోజ్జఁగాంచి హర్ష ◆ సింపుదు వే మొదురాడ వచ్యుతా.

౪౦. జనని యొలూఖలంబునను ◆ జయ్యన గట్టుచువేళఁ గిన్కమై
కొనకొని యెన్ని దామములఁ ◆ గూర్చిన నీయుదరంబుఁ జుట్టిరా
ని నయమునఁగాంచి యొంతయును ◆ నేర్పునఁ బేర్పడఁగట్టగా దెనిన్
దనయుఁడటన్న ప్రేమ మదిఁ ◆ దాల్పక వీఁకడిపంచు నచ్యుతా.

౪౧. వెలిచవి హాళిఁ ద్రిమ్మరుచు ♦ వేత్రలమానముఁ జూఱఁగొందువీ
వలబలుఁడన్నయన్న మెప్పు♦డాసవమానుచుఁ దూగియాడువాఁ
డిల మగవాండ్ర జవ్వనుల ♦ నేకముసేసి మెలంగుచుండువాఁ
డలరులవిల్తుఁ డాత్మజుఁడు ♦ నందఱునందఱ మీఱ లచ్యుతా.

౪౨. తఱిఁగినవేడ్కఁ గన్నతలి ♦ తండ్రుల నాచెఱసాలనుంచి నీ
వఱిముఱిఁ జూడకయ్యెడల ♦ నప్పటికప్పుడె నందుచక్కఁగిం
బఱచుటగాక భోజనృపు ♦ బారికిఁ దప్పినఁ జాలునంచు పో
టఱి(రి) నెఱిఁదప్పి చన్నిడిన♦యన్నను జంపఁగనౌనె యచ్యుతా.

౪౩. ఎలమిని దల్లిదండ్రులకు ♦ నెగ్గొనరింపక బ్రోచునేర్పు నీ
కలవడుటెట్లు లబ్బయును ♦ నమ్మయుఁ గల్గినఁగాక నిచ్చలుఁ
దలకొని పుట్టుకల్గనిన ♦ దబ్బరకానికిఁ గల్గనేర్చునే
వలనుగఁ దల్లిదండ్రులను ♦ వావిరి గొల్చెడిభాగ్య మచ్యుతా.

౪౪. జనకుని యాజ్ఞఁబూని వెసఁ ♦ జక్కఁగ దండకకేగితంటి వీ
జనములు నీదుమాటల ని ♦ జంబని నమ్మి దృఢప్రతిజ్ఞుఁడం
చనయము వేడ్కఁ బేర్కొనుదు ♦ రంతియయుక్తకటనీదుతండ్రినిన్
వనముల కేగుమంచెప్పుడు♦పల్కెనొ యించుక తెల్పు మచ్యుతా.

౪౫. భరతుఁడు రాజ్యమేలెనని ♦ పల్కఱు బల్కితివీవు నాతఁడే
యరమరలేక నే దశర ♦ థాత్మజుఁడైతినయేని రాజ్యముం
బెరయుటెటంచు బల్కెఁగద ♦ బిట్టుగ నెవ్వరిమాట నిక్కమో
సరవిగఁ దెల్పుమీవె మది ♦ సందియ ముజ్జగిలంగ నచ్యుతా.

౪౬. మును దెలిచాయ తేజరిలె ♦ ముర్వగు నీదగుమేన నాశ్రితా
వనరతి సత్యధర్మధృతి ♦ వన్నియగాంచిన యంతదాఁక వీఁ
కను నెయి వెన్న మీఁగడలఁ♦గాఁచినపాలను మ్రుచ్చలించుటన్
గొనకొని వేత్రలంబలిమి ♦ గూడుటఁ గప్పి పుడానె నచ్యుతా.

౪౭. ప్రకట పరాక్రమక్షుభిత ♦ పంక్తిముఖుండయినట్టి వానరుఁ
దికమకఁ జెట్టుమాటుగొని ♦ తెర్లిక్కఁగ నేసితివింతెకాదె యొ
క్క కడిఁది ముల్కినీవెదుర ♦ గట్టిగనిల్చి పెనంగియున్న ని
న్నొక నెఱపోటుకాఁడనుచు♦నొప్పఁగఁ బేర్కొనవచ్చు నచ్యుతా.

౪౮. వలచెడువారు లేరొ? యిల♦వారిఁ గూడెడువారు లేరొ? చె
ల్వల నడకింపఁజాలిన వ ♦ లంతులు లేరొ? తమంత మంతనం
బుల జలకేళిఁ దేలునెడ ♦ బొంతను చీరల ముచ్చిలించువా
రలవినియుంటిమేయొరులఁ; ♦ బ్రామిడియైననుఁ దక్క నచ్యుతా.

౪౯. దలశిఖిపింఛ దామములఁ ♦ దాల్పఁగ నీకగుఁగాక రత్నసం
కలిత మహార్హ హారాళి నెటు ♦ గా ధరియింపఁగ వచ్చు రాజరే
లలి గురివెంద పేరులఁ గ ♦ ళంబునఁ బూనినఁగాక నవ్వ్రహా
ర లలితశోభ సీమనము ♦ రంజిలఁ జేయునె తెల్పు మచ్యుతా.

౫౦. తలఁకి జగంబులం దిరిగి ♦ తండ్రియుఁ దాఁ జెయివీడినంత ను
త్తలముగ నీదుపాదముల ♦ దండఁబడం బలుగాకిఁ గాకి వ
త్సలత ధరాతనూజ యటు ♦ జక్కఁగ నుంచినఁ గాచితంట మే
లు లలిని జావుతప్పి కను ♦ లొట్టవడం గరుణించి యచ్యుతా.

కందగర్భిత చ. ప్రవి+నత భక్తలోకపరి ♦ పా|లత మోవినికృంతనాఖల
ప్రవిదలనా *నిరంతర కృ ♦ పారసపూర పరిప్లుతేక్షణా
ప్రవి×ధృత శంఖచక్ర విని ♦ పా|తిత దుర్మద దైత్యసంఘ ది
వ్య విహరణా ‡ సరోజనిల♦యైకనివాస మహేశ యచ్యుతా.

(ఇందు + ఈగుర్తు మొదలు * ఈగుర్తువఱకును, × ఈగు
ర్తు మొదలు ‡ ఈగుర్తువఱకును చదివినచో గర్భకంద మేర్పడును.)

౫౨. పలుమఱి పుట్టువాల్కలకు ♦ బంగరుచేల యులంతినప్పుపై
నొలయు బిసాళిచూపులును ♦ నొప్పగు మోవియు ముద్దుమోమునేఁ
దలఁపక యున్న నాదుమదిఁ ♦ దప్పక తోఁచు నిదేమిచిత్రమో
మెలఁకువ గాంచినప్డు కల ♦ మేకొనినప్పుడుగాని యచ్యుతా.

౫౩. తలఁ కెదఁ జేరకుండె నను ♦ తాపము నంతకుమున్నె చేరరా
దొలయను సిగ్గు గొంకుచుకయు ♦ నొల్లని సేతలవెంతయేని నీ
కలవియె లెక్కసేయఁగ న♦యారె పదంపడి చేయకుండఁగా
వలయునటన్న నాతరమె ♦ బ్రాంతిగఁ బ్రోచినఁగాక యచ్యుతా.

౫౪. అలఁతిగ నాలుగక్కరము♦లంటె నటంచును, నాథమాసి మా
కొలమునఁ గల్గినాఁడనుచుఁ ♦ గొంచెము గల్మియుఁ గల్గువాఁడనం
చెలసిన వింత నింక మన ♦ కేమి కొఱంత యటంచు నుందు స
న్నెలమిని గొల్వలేదనిన ♦ నెగ్గఁక నేఁడిదో తెల్పు మచ్యుతా.

౫౫. పనివడి చేఁ బిల్చి చెయిఁ ♦ బట్టి పదంపడి మోముదమ్మి న
వ్వానయఁగ నీవె వేడ్క మెయి♦ నియ్యది యిట్టులొనర్పు మంచు నన్
బనిగొనకున్న నొండువలెఁ ♦ బమ్మినవేడ్క భజింపనొల్లఁ గా
న నయము మీఱ దిద్దికొని♦ వచ్చికఁ బ్రోవఁగదయ్య యచ్యుతా.

౫౬. అరయఁగ నీకునొక్కఁడభి♦యాతియు నొక్కఁడు మిత్రమానె యె
ల్లరఁ గని పెంచు నీవు నొరు ♦ లాగున జూచితివేని యింక నె
వ్వారి కడకేగువార మిఁక ♦ వావిరి మా కయినాలకించి యె
వ్వారు లలినోముహారు వెఱ♦ పాఁపి మముం దరిఁ జేర్చి యచ్యుతా.

౫౭. ఒసులను నేను నొల్ల నను♦ నొల్లరొరుల్ మది యేమొకాని నీ
బరువడిఁ జేరి వేడ్క మెయిఁ♦ బాయఁగజాలదె యింద్రజాలమున్
బరపితొ లేక మచ్చుపొడిఁ ♦ బర్వఁగఁ జల్లితొ గాని మాటికిన్
గొరఋరుదారుసిహాయతాలె ♦ కాని మఱేమి యుదోఁచ దచ్యుతా.

౫౮. విషయవిమోహమిత్యుడవి ♦ వేకము ముంచె రయంతీవ్రసాదరో
న్మిష దరుణారవింద దల ♦ మిత్ర విలోచన వీక్షణ ప్రభా
విషయముగాఁగఁ జేసియును ♦ వేడ్క నన్నీ గురువర్యుఁడమ్మెయిన్
విషమ మదీయ కర్మపరి ♦ వృద్ధికి నెద్దియుఁ జాల దచ్యుతా.

౫౯. బరువడి నీదు పాదములె ♦ ప్రాపని నమ్మితి నిక్కమిత్తఱిన్
బరులను వేఁడనొల్ల నిఁక ♦ బాలను ముంచిన నీటముంచినన్
సెరవగుఁగాక నీకయుని ♦ నెమ్మది నెంచెతి నస్మదార్య ని
ర్భర నిరుపాధిక ప్రణయ ♦ వైభవ మేర్పడఁ గంటి నచ్యుతా.

౬౦. పలరఁగ ముజ్జగంబులకుఁ ♦ దల్లియుఁ దండ్రియుఁ దోడఁబుట్టువుం
జెలియు నన్నుంగు పట్టియును ♦ జేరువచుట్టము మేటిరాజయున్
బలుకులు మేలు కల్గియును ♦ బలిమియు నేడుగ యెల్లనీవకాఁ
దెలిసితి నీదువాఁడనని ♦ తేకువ నిప్పుడె నన్ను నచ్యుతా.

౬౧. అహరహమున్ బ్రియంబెసఁగ ♦ నాయుమరూపమునుజ్జగించి సం
గ్రహానుగృహీతరూపమున ♦ రమ్యవిభూషణ శస్త్రజాలముల్
గ్రహావిషయంబుగా నెపుడు ♦ రాజిలునీ బురమిథ్య సంస్థహా
దహరమునం గనుంగొనుచుఁ ♦ దప్పక ధన్యతఁగాంతు నచ్యుతా.

౬౨. పృథివి కెఱుంగనీక నిను ♦ బృథ్వి వసించి తదాత్తతన్ దదా
త్త ధరణమూని యిట్పగిదిఁ ♦ దక్కక నీవయి యాత్మపట్టు స
ర్వ ధరణ కౌశలంబునను ♦ భవ్యగుణాశ్రయతం దనర్చు నీ
ప్రథితవివేక జాగ్రదను ♦ రక్తి నెదం గదియింతు నచ్యుతా.

౬౩. అపగత శబ్దమానభము ♦ నందు వసించుట మాని వేడ్కమై
నుపగత భక్తవర్గముల ♦ యుమ్మలికంబులఁ దీర్చి ప్రోవఁగా
నెపుడును వానయుంచు ♦ నుదినెంచి సుధాజలధిన్ ఫణీంద్రుపైఁ
గపటసుషుప్తిఁగాంచు నిను ♦ గారవమొప్పఁగ నెంతు నచ్యుతా.

౬౪. మునునవవిల్లువన్నగను ♦ మూసివెసన్ దొలుఁద్రుంచు ముచ్చిచ్చలిం
చిన పాలదిండి సోమకుని ♦ జీలిచి కల్ప విఘూర్ణ దర్ణవం
బున శఫరంబవై మెలఁగి ♦ పూన్కి మెయిన్ ధాత్రినుద్ధరింపవే
మునుకువనుష్ణునేచు బలు ♦ ముచ్చుల వంపవుగాని యచ్యుతా.

౬౫. కలశముగా మహాంబునిధి ♦ కవ్వముగా బలుకొండ త్రాడుగాఁ
జిలువల రేఁడు సోఁకుడులు ♦ జేజెలు ద్రచ్చెడి వాంఛగా లలిం
జలిపి మునుంగ కుండ మలఁ ♦ జక్కఁగ వెన్నునఁ దాల్చఁగానసీన్
ఛల కమఠంబవైన నిను ♦ సారెకు నామది నెంతు నచ్యుతా.

౬౬. కొనగోని గొమ్మునం జదియఁ ♦ గ్రుమ్మిన పెన్వడి నేచునిప్పకున్
దనరుపు మీఱు గుబ్బలులు ♦ తద్దయుఁ గ్రాఁగి కరంగ జూన్ప్రెది
ర్చిన నెగడొందు వీవలిఁ బో ♦ రింబోరి జిందఱగాఁగ నెమొగల్
మును మనఁ జేడె మోచుటకు ♦ ముట్టెమెకంబవుగావె యచ్యుతా.

౬౭. కఠిన సటాచ్ఛటా పవన ♦ ఘట్టన నిర్దలితాభ్ర బృందము
ల్లుఠ దనివార్య రోష రస ♦ రోహిత లోచన వీక్షణ ప్రభా
హఠ హృత వైరిధైర్యము న ♦ నాదర దారిత నిర్జరద్విష
జ్జఠరమునౌ నృసింహము లలిఁ ♦ జాఁగిలి మ్రొక్కెద నిచ్చలచ్యుతా.

౬౮. సునిశిత శస్త్ర సంకలిత ♦ షోడశ బాహు సుతీక్ష్ణ దంష్ట్రి ము
గ్ధ నిజ వధూ కఠోర కుచ ♦ దర్శిత భంగుర భంగి మంజిమో
గ్ర నఖవిదారితాయత హి ♦ రణ్య భుజాంతర నిస్సృతాసృగా
ప్త నవవిలేప మాల్య సమ ♦ లంకృతునిన్ మది నెంతు నచ్యుతా.

౬౯. అలరిన వేడ్క నెమ్మదిఁ గ ♦ యాధుతనూభవు మాటచొప్పునన్
గలుగ వె రచ్చకంబమునఁ ♦ గట్టడి దైత్యుని వ్రక్కలింపఁగాఁ
దొలుతటిపెట్టి నేఁడెచటఁ ♦ దూఱెనొ నీదగువారలన్ మమున్
బెలుచ నలంచు దుష్కృతుల ♦ పీఁచ మడంప విదేమి యచ్యుతా.

౨౦. కలిగిన దేహమొద ల్పృథ్విజలఁ ♦ గాఱియ పెట్టుచు నెల్లపోర్ద్రిదుల౯
గలఁచెడి క్రూరసత్త్వలను ♦ గట్టడిరక్కసు నోజఁ జీఱఁగా
వలదె కరంబు వేడ్క నిను ♦ వారిరిఁ గొల్చెడి మమ్ముఁ బ్రోవఁగా
వలదె పరాకున౯ మొలఁగ ♦ వచ్చునె యిమ్మెయి నీవు నచ్యుతా.

౨౧. సిరియును నీవు నెంతయును ♦ జిత్తమెలర్పఁ దనూజులంచు మే
లరయుచుఁ బెంపఁ బెంపుఁగని ♦ యిమ్మెయి మీపదపద్మలాలనల్
బరువడిఁ గాంచు మమ్మిపుడు ♦ ప్రామిడి మీఱఁగ నేఁచుకూళల౯
సరగున మొక్కలం బెసఁగఁ ♦ జక్కడపం బనిలేదె యచ్యుతా.

౨౨. సిరి నునుకౌఁగిటం దవిలి ♦ చెన్నెసలారెడువానిఁ గెంపువా
తెఱఁ దులకించు లేనగవు ♦ తెవ్వన మీఱు మొగంబువానినే
త్రెఱఁ బగదారుల౯ గెడపఁ ♦ దీరగు మేల్పడివాలుఁ దాల్చువా
ని రమణ మమ్మునేలు బలు ♦ నేర్పరిఁ గొల్తు నృసింహు నచ్యుతా.

౨౩. తొలి సురవైరి వేలుపులఁ ♦ దోలి జగత్త్రితయంబు నేలుచో
నలుకుచు నిన్ను గువ్వఁగొని ♦ యార్తిమెయి౯ మొఱవెట్ట వారల౯
గలఁగకుఁ డంచు నయ్యదితి ♦ గర్భమునం జనియించి పొట్టివై
లలిబలిఁ ద్రొక్కి వెండియును ♦ రాజ్యము నింద్రునకీవె యచ్యుతా.

౨౪. పరశువుఁ గేలఁ బూని మును ♦ పల్మరు బల్లిదులైన ఱేఁడుల౯
బొరిఁగొని బల్మిఁ దద్రుధిర ♦ పూర శమంతక పంచకంబున౯
సరగునఁ గ్రుంకులాడి పితృ ♦ సమ్మతి తర్పణ మాచరించి ని
ర్భరపరితృప్తిఁ గాంచు భృగు ♦ రాముని౯ మది నెంతు నచ్యుతా.

౨౫. పరువడి వాఁడి ముల్కులను ♦ వ్రయ్యలుగా నొనరించి పంక్తికం
ధరుఁ బరిమార్చియు౯ జగతి ♦ ధన్యయనందగి యావిభీషణు౯
గరమనురక్తి లంక కధి ♦ కారిగఁ జేసి భుజాబలంబున౯
బరఁగిన రాము నిన్ను మది ♦ బల్మరు భక్తిఁ దలంతు నచ్యుతా.

౭౬. అల బలిభోజ కొక్కెపులు ♦ నవ్వనచారికి నొక్క ముల్కన
ప్పలల భుగీశు కంపటను ♦ దావిరిఁ బొల్పడి సంతరించితే
చెలమునఁ ద్వత్పదాశ్రితుల ♦ సారెకు నేఁచెడి వేరజంబులన్
మొలపునఁజూచె దీవిపుడు ♦ మొకొవి చెండగలేవె యచ్యుతా.

౭౭. బెత్తిరపు టల్గులన్ గడిమి ♦ జేరని వద్దశకంఠు నోజ దూ
ర్లక్షఁగ నడంచి వేగ విబు ♦ ధావళిఁ బ్రోవఁగ వెంచి కాదె యి
వ్వాడుపున నయ్యజాత్మజుని ♦ పావన వంశమునం జనించి యి
య్యెడ నతిమానుషాచరిత ♦ మీ వొనరించుట వేడ్క నచ్యుతా.

౭౮. భవదనుజన్ముఁడొక్కరుఁడు ♦ పంక్తిముఖాత్మజునొక్కతూపునన్
బవరమునం బడింబదిగ ♦ బల్మిమెయిన్ గడతేర్పఁగల్గె నే
మిపలుకవో యటంచు మది ♦ మేటిలనోటికి సందియంబు నిన్
సవదద నెంచిరన్ రిపులు ♦ చాలుదురే నిలువంగ నచ్యుతా.

౭౯. ఒకపలుకొక్కతూపు నయి ♦ యొప్పిన నిన్ గొలువంగ నేర్చువా
రొక పగవాని కగ్గమయి ♦ యమ్మలికం బెలయంగఁబోరటం
బొక విమమానమే యలుక ♦ నుజ్జిట లూఁపుడు రిజగంబులన్
ఢికమక లేక తారకల ♦ దిగ్గున వ్రాల్పుదు రన్న నచ్యుతా.

౮౦. ముదిసతి కిల్బిషంబు ముని ♦ మట్టు నడంపఁగఁ జాలె నెద్ది వే
తసముల వెంబడింబడిన ♦ పట్టున నీవలనాఁడు నెద్ది దా
లుమకొని రాజ్యభారమును ♦ మోసెనొ యయ్యది వేదశేఖరం
బునఁ బొనరాలె నట్టిదగు ♦ మంగ్రియుగిన్ బ్రణుతింతు నచ్యుతా.

౮౧. జనక ధరాధినాథ సుత ♦ జానుగ నంతతిన్ వహింపఁగా
దనుజాలు ధ్రతచాయురలు ♦ మర్మిలిఁ గైకొని కోర్వ నంత న
య్యనిలజుఁ డంఘ్రిపంకజము ♦ నానఁగ దివ్యసువాసనంబునన్
దనరిన శీవి మున్న రఘు ♦ నందను నెమ్మది నెంతు నచ్యుతా.

౮౨. జలధర నీల గాత్రు జల ♦ జాత దళాయత నేత్రు భానుమ
త్కుల సరసీజ మిత్రు ఘన ♦ దుర్మద శాత్రవ జైత్రు మాధురీ
కలిత మహాచరిత్రుఁ బృథు ♦ కంటక పాపలతా లవిత్రు మై
థిల తనయా కళత్రు శుభ ♦ ధీనుత గోత్రుఁ దలంతు నచ్యుతా.

౮౩. నిన్నుఁ గని పండ్లు గిల్చిన వి ♦ నిందుఁ డ్యుఁ గళింగుని పండ్లు డుల్లగా
ముసుకొని రోఁకటన్ జదియ ♦ మోది దురాగ్రహ దుర్విదగ్ధులన్
బెనఁచి హలంబునన్ దునుము ♦ వే యిపు డిప్పగిదిన్ బరాకు నీ
వెనయఁగ నౌను సంశ్రితుల ♦ నేఁచెడి కూళల పట్ల నచ్యుతా.

౮౪. వర యువతీ ముఖాంబురుహ ♦ వాస సువాసిత వారుణీ నిరం
తర పరిసేవనారుణిత ♦ తామరసాయత లోచన ప్రి
పరిచయ లబ్ధ వర్ణ పర ♦ భాగ మనోహర రత్నకుండల
స్ఫురణ సమగ్ర హాలుల క ♦ పోలు బలున్ మదినెంతు నచ్యుతా.

౮౫. తలి బలు వెన్న ముచ్చిమిచు ♦ దప్పక పట్టఁగ వెంటనంటినన్
వెలుచన బారి దగ్గిరిల ♦ దగ్గిలి యంటఁగనీక దాఁటినీ
రోలదరఁగఁ గంటఁ దప్పంతికి ♦ నొక్కపు డేమియుఁ జేయ నమ్మ యీ
పలుకును నమ్ముమమ్మ యని ♦ పల్కు నినున్ మదినెంతు నచ్యుతా.

౮౬. శిరమునఁ బింఛదామమును ♦ జెన్నుపలారఁగఁ జుట్టి పేరెదన్
గురివెల పేరుఁ దాల్చి లలి ♦ గోవుల వెంబడి నేఁగుదెంచుచోఁ
గరమునఁ జిల్లఁగ్రోవిఁ గొని ♦ కమ్మని రాగము వాయించి ము
మ్మరముగ నింపు నింపు నిను ♦ మాతమ్ముపు గొల్లనిఁ గొల్తు నచ్యుతా.

౮౭. ఒనరఁగ నొక్క కేలు నిచి ♦ యొయ్యన వెన్నఁ గోవంగ బాన న
త్యున్నమునందున దల్లి కట్టుటకు ♦ నై యెదురు దెంచినఁ జూడఁగాంచి దాఁ
గున గున నాలుగంజలిడి ♦ గొబ్బున బర్వక నిల్వకయ్యెదన్
గనుగవ మూయు నచ్చెలువ ♦ కల్లరి గొల్లనిఁ గొల్తు నచ్యుతా.

౮౮. లలిని బదాఱువేవుర వ♦లంతులఁ గూడియుఁ జిన్ననాఁడె వే
తల తగులంబు లందియును♦దక్కక నయ్యెనమంద్ర నాంద్ర ని
చ్చలు నెడలేని కూటముల♦జంకొక యించుకలేక దన్చుచో
నలయిక సేరరాని నిను ♦ నర్మిలి నెమ్మది నెంతు నచ్యుతా.

౮౯. కలిమల దూషితాత్ములగు ♦ కల్లరులన్ గడతేర్చి ధర్మమున్
జెలువుగనిల్ప నిజ్జగతి ♦ నేటగు వారువ మెక్కి కేల వా
ల్గలయుఁగఁ బట్టి ద్రిమ్మరుచు ♦ గాదిలిఁ బ్రోచుచు నాశ్రితాళులన్
గలికి జనంబునన్ మెలఁగు♦కల్కిని నిన్ మదినెంతు నచ్యుతా.

౯౦. సరవిని జక్రరాజమును ♦ శంఖముఁ బుస్తకమున్ బ్రబోధము
ద్ర రహిం దలిర్పఁ జేతుల ను♦దార కఠోర శశాంకమండలాం
తర సరసీరుహాసనము ♦ నం గొలువుండి నిజాశ్రితానవ
ద్య రుచిత సర్వవిద్యుని హ♦యాస్యుని నిన్ బ్రణుతింతు నచ్యుతా.

౯౧. కరసరసీరుహంబులను ♦ గ్రాలఁగ జానుగ నక్షమాలయున్
సరసిరుహంబుఁ బుస్తకము♦సంశ్రితకామదముద్రయున్ సుధా
కిర వరమండలాంతర వి ♦ కస్వర పంకరుహాసనస్థితిన్
గరమలరారు నిన్నెపుడు ♦ గన్గొని నెమ్మది నెంతు నచ్యుతా.

౯౨. సకలకలైకనిష్ఠు ఘన ♦ సాంద్రరుచిన్ విధృతామలాంబరున్
బ్రకటకలాప్రదాన విని ♦ బద్ధ సుదీక్షునిఁ బుండరీక మ
ధ్య కలితవాసు నక్షరమ ♦ యాత్మకు నక్షరు బోధవారిధిన్
వికచ సరోరుహేక్షణుని♦వేద్యుని హంసునిఁ గొల్తు నచ్యుతా.

౯౩. జలనిధికన్య యంకతలిఁ ♦ జక్కవసింపఁగఁ బూర్ణచంద్ర మం
డల నవపుండరీకమున ♦ నాణెముగా నిరవుండి వేద వి
ద్యల కిరవయ్యు నాశ్రితుల ♦ కాగమజాల మొసంగువాని ని
శ్చలుని హిరణ్మయచ్ఛదుని♦సంమతిహంసునిఁ గొల్తు నచ్యుతా.

౯౪. సలలితవైఖరిఁ జగతి ♦ సన్నుతిఁ గాంచఁగఁ గల్గెనొక్కొ గీ
ర్లలనకు వేడ్క దక్షిణత ♦ రమ్యతఁగాంచు గిరీశుమూర్తి కే
వలనుగ శక్తిపుత్రునకు ♦ వారణవక్త్రునకేని శక్తి న
య్యలఘుతర ప్రభావుని♦హయాననునిన్ వినుతింతు నచ్యుతా.

౯౫. ఎలమి ననిష్టవారణము ♦ నిష్టసుపూర్తియుఁ జేసి నీవె య
మ్ముల భవదీయులన్ గృశుల♦ముష్కరమోక్ష్యపుఁజూచిప్రోవఁగా
నలయునటంచు నీదు పద♦పద్మములన్ మదినిల్పు భాగ్య మీ
వలయునటంచు మా కెపుడు ;♦పల్మరు వేఁడెద నిన్ను నచ్యుతా.

౯౬. మనమునఁగామమున్ మిగుల♦మానని క్రోధములోభమున్ దనం
తనలరు మోహమున్ మదముఁ♦దగ్గని మత్సరతా ప్రసక్తియున్
గొనకొని యొక్కటొక్కటికిఁ♦గొంకక పెన్గగ నీకు నిల్వఁగా
ననువగు నెట్టులొక్కక్షణ ♦ మైన క్షణార్ధమునైన నచ్యుతా.

౯౭. చరణసరోరుహంబులఁ ♦ బ్రసన్నమతిన్ సతతంబు నెమ్మదిన్
గర మలరార నిల్పుటకుఁ♦గాఁదగు కూరిమి నిమ్ము నీయెడన్
వరమిదె వేఁడినాఁడ నిఁక ♦ వావిరి నీవయి యిచ్చెదేని యీ
వరమున కించుకేని కొఱ ♦ వాటిలకుండఁగనీయు మచ్యుతా.

౯౮. గురుమతి నాథ యామునుల♦కూరిమి నా శఠకోప సంయమీ
శ్వరుల మదీయ దేశికుల ♦ సంగతిఁ జక్కఁగఁ గాంచియైన న
న్గరుణను జూడనౌనె కద ♦ నాదగు దోసము లెన్న నేటి కీ
వరుసను నీకు మాటికిని ♦ వావిరి పంతముతోడ నచ్యుతా.

౯౯. అల బలిసూను నర్మిలిఁ గ♦యాధుతనూభవుఁ గాంచి కావఁగాఁ
గలుగుదుగాని యమ్మెయిని♦గారితనూభవ నాథ యామునా
దులఁగని నన్ను బ్రోవఁదగు♦త్రోవ నెఱుంగఁగఁ జాలవొక్కొ యు
చ్ఛలమును బూని నీదుమది♦సారెకలంచెదె గాని యచ్యుతా.

౧౦౦. జలధిసుతాపదాంబురుహ♦సంశ్రిత యానక చిహ్న చిహ్నితో
జ్జ్వల భవదీయ వక్షమును♦జక్కఁగఁ గాంచినఁ దత్వనిర్ణయం
బలవడుఁ గాన నీదుపద ♦ పద్మములే శరణం బటంచు ని
శ్చలమతి నమ్మినాఁడ నిఁక♦నమ్మతిఁ గావుము నన్న నచ్యుతా.

౧౦౧. జగముల నిన్నుబోలఁ దగు ♦ సద్గుణరాశియు నన్నుబోలఁగాఁ
దగుబహుదుర్గుణాశ్రయుఁడు♦దాపురవానొకొయొండొకండునీ
వగునువు నీకు సాటువగ ♦ నమ్మొయి నేనును నాకు సాటిగా
నగుదునుగాన నన్నిపుడ♦యర్థిమెయిన్ గరుణింపు మచ్యుతా.

౧౦౨. ఎలమిని బాహుమూలముల ♦ నింపుగఁ దాలిచి నీదుచిన్నెలన్
బోలుపుగనూర్ధ్వపుండ్రమును♦మోమునదిద్దియురంబునన్ మహో
జ్జ్వల నలినాక్షమాలికలఁ♦జక్కఁగఁ బూనియు దేశికేంద్రుసన్
గొలిచినవానిఁ బ్రోచుటకొ♦కో మది నారసెదింత యచ్యుతా.

౧౦౩. నలినభవాది నిర్జరులు ♦ నమ్రత నంజలిఁ జేయు వేంకటా
చలమున మ్రానుగానయిన ♦ జాలుగనైనను జన్మమెత్తఁగా
వలనుగ నోచనైతి మును ♦ బాముల నక్కట నన్నుబోలఁగాఁ
గలిగిన భాగ్యహీనుని జ ♦ గంబుల వేఱొరుఁగాన నచ్యుతా.

౧౦౪. లలిత హయాధిరోహణ క ♦ లాకుశలత్వముఁ జూప వేడుక
న్వాలలిన నెయ్యెడన్ ఖుర వి ♦ విర్దళితోత్థిత రేణుజాలముం
గలయఁగ మౌళిభాగములఁ ♦ గాంతురు నిర్జరు లట్టివేంకటా
చలమునఁ దిర్యగాత్మకత ♦ జన్మముఁ జేకొననైతి నచ్యుతా.

౧౦౫. సరసిరుహాసనాది సుర ♦ సత్తమ మౌళి సదోపలాలనా
ర్హ రుచిర పాదపంకరుహు♦నాశ్రితవత్సలు నాద్యు నవ్యయున్
సరసిజవాసినీనిలయు ♦ సారసపత్ర విశాలలోచనున్
నరనివహాయనున్ రహి న♦నారతముం బ్రణుతింతు నచ్యుతా.

౧౦౫. ఎలమినిఁ గర్మనిష్ఠుల న ♦ నేకుల నేలిన నేమి జ్ఞానని
ష్ఠులఁ గృపఁజూచితన్న నది ♦ చోద్యమెకూర్మిఁ బ్రపత్తినిష్ఠులన్
బలువురఁ బ్రోచితన్న నొక ♦ బ్రాఁతియె యయ్యది కచ్ఛభూములన్
లలిఁ జలిపందిరి న్నిలుపు ♦ లాగయిదోఁ చెడిఁగాదె యచ్యుతా.

౧౦౬. కరము నుదార మాఢ్యులఁ ♦ గాచిన షడ్గుణయుక్తి వన్నియన్
నరయఁగ నేర్చుఁగాని చెయి ♦ పీడిన నేమగు నాఢ్యుఁ డెయ్యెడన్
గరమనురక్తిఁ బేదలకు ♦ గాంచన మిచ్చినఁగాక లోభియై
పరఁగిన నాఢ్యతాగరిమ ♦ బాగుగ మించునె దెల్పు మచ్యుతా.

౧౦౭. జలధరసచ్ఛవిన్ జలధి ♦ జాపరిరంభ సుఖాతిరేకు దో
ర్బల వినివారితాహితుఁ గ ♦ రప్రధృతాస్త్రు నిజాశ్రితైకవ
త్సలుఁ గరుణానిధిన్ విబుధ ♦ సన్నుతు వేదశిరోవిహారశీ
లు లలిని మాటికిన్ గమల ♦ లోచను నిన్ బ్రణుతింతు నచ్యుతా.

౧౦౮. శతకముఁ బల్కఁజేసితివొ ♦ చక్కఁగ నెవ్విధి నేడమూకచే
నతులితరమ్యరీతిఁ గృప ♦ నట్టులె చేకొని మమ్ముఁ బ్రోవు మా
శ్రితసురభూజ శర్వముఖ ♦ సేవిత పాదసరోజ దుర్నిరీ
క్ష్యతమ సుతేజ నిన్నె శర ♦ ణంచును నమ్మితి నమ్మితచ్యుతా.

అచ్యుతశతకము

సమాప్తము.

శ్రీహయగ్రీవాయనమః.

శ్రీమతేరామానుజాయనమః.

# అనన్తశతకము.

## గీతపద్యములు.

౧. సిరికిఁ బత్రంబులను దిద్ది ♦ చెల్వుమీరఁ
బంటవలఁతికి నునుగీలు ♦ గంటొనర్చి
నీల ముంగురులను జిక్కు ♦ నెఱిని దీర్చి
యిచ్చమెచ్చెడి నిను నెంతు ♦ నెద ననన్తా.

౨. ఆగమంబులు నమరేంద్రు ♦ లరసియరసి
తెలియఁ జాలక యలసిన ♦ దెలిసి నిన్ను
నెలమిఁ బేరుకొనంగ నే ♦ నెంతవాఁడ
నకలుష మనోహరోదన్త ♦ యజ యనంతా.

౩. శ్రుతి శిరస్సీమ సంచార ♦ సుఖసమృద్ధి
నిన్దిరాపాణి సంస్పర్శ ♦ నీయ సౌకు
మార్యసంపద నలరారి ♦ సూర్యపేయ
మైన భవదంఘ్రియుగిఁ గొల్తు ♦ నజ యనన్తా.

౪. కలవు కలవనువారికిఁ ♦ గమలనాభ
లేదనుచు బల్కువాఁడె దా ♦ లేఁడుగాని
నీవుగాని దేదియుఁ గల్గ ♦ నేరదెందు
నరయ నెమ్మది నిది నిక్క ♦ మా ననంతా.

౫. వేయిశిరములు కరములు ♦ వేయి కనులు
వేయి యుదరంబులును వేయి ♦ వేయి తొడలు
వేయి చరణంబులును గల్గి ♦ వేనవేల
వేవెలుంగుల జిగి నేర ♦ వే యనంతా.

౬. నీవు ధామంబు లరయంగ ♦ నిగమములును
సాధుమానసములు సార ♦ సములు నంశు
మాలిమండలమును కమ ♦ లాలయాప
యోధరాంగణమును గాదె ♦ యో యనంతా.

౭. మాంసచక్షుర్విషయములే ♦ మాదృశులకు
దివ్యమంగళవిగ్రహ ♦ దివ్యభూష
ణాయుధంబులు తావకా ♦ వ్యాజకరుణ
మెఱయ గాంచగ నరులమే ♦ మే మనంతా.

౮. పురుషమాత్రునిగా నిన్నుఁ ♦ బోల్ప నగునె
స్త్రీయటంచు నిక్కంబుగఁ ♦ జెప్పనగునె
స్త్రీపురుషరూప మంచును ♦ దెలియ నగునె
నిన్నిటని తెలియఁగ నేర్తు ♦ నే యనంతా.

౯. శివుఁ డటంచన నౌనె నిర్ ♦ బ్రవిమలాత్ము
నజుఁడటంచు రజోదూరు ♦ ననఁగ నౌనె
ఇంద్రుఁడని పల్క నౌనె మ ♦ హేంద్రు నిన్ను
నీవు నారాయణుండవే ♦ నిజ మనంతా.

౧౦. గానములఁ దానములఁ బొందు ♦ చో నమేయ
గరిమ యన్నామకీర్తన ♦ గల్గుకతన
పరమభక్తి నిర్ధూతోగ్ర ♦ పాతకులయి
కరము వేడుకగాంతురు ♦ గా యనంతా.

౧౧. సామగానప్రియుండవై ♦ సామవేద
సారమగు గీతిఁ గను ప్రీతి ♦ నరసరీతి
వ్రేళ్లజన్నిదములఁ జుట్టి ♦ వెక్కిరించి
వేదములఁ జెప్పఁ గాంచెద ♦ వే యనంతా.

౧౨. వలయు వేళలఁ గుడుచుచు ♦ వలనుగాఁగఁ
జలువనీడల నిలుచుచుఁ ♦ జలువలూని
తలఁపునను జేర్చి నిన్ననం ♦ తా యటంచు
నొక్కపరి బల్కి ననుజాల ♦ దో యనంతా.

౧౩. మధురమగు నీదు నామంబు ♦ మఱచియైన
నొక్కపరి నాల్కతుద నన్న ♦ నొలయు నొక్కొ
జన్మజన్మాంతరార్జితో ♦ ర్జస్వలాఘ
నివహములు పైనొకించుకే ♦ నియు ననంతా.

౧౪. ఉపవసించిన నేమగు ♦ నుస్సురనుచుఁ
దాన మాడిన నేమగుఁ ♦ దద్దప్రొద్దు
యెండ నెండిన నేమగు ♦ నెల్లపవళు
తెలమి నిను నిల్పజాలక ♦ యెద ననంతా.

౧౫. సురతకేళిని జొక్కి యు ♦ స్సురని నెలత
చన్నుగవ వ్రాలి యురమొద్దు ♦ కన్నుదోయి
తోడ నరబల్కులతోఁ 'ప్రాణ ♦ తోఁ ఉస్సి' యన్న
వేడ్క మొయి బ్రోవఁగాఁ జాల ♦ వే యనంతా.

౧౬. తీక్ష్ణమగు తపమునను సా ♦ ధింపవచ్చుఁ
దీవ్రమగు వైరమునను సా ♦ ధింపవచ్చు
దివిరి ప్రేముడినైన సా ♦ ధింపవచ్చు
నిన్ను సాధించు టరిదియే ♦ నెఱి ననంతా.

౧౭. అరుల కరయుగ భూషలై ♦ యస్త్రములగు
నస్త్రములె భూషలుగఁ దోఁచు ♦ నాశ్రితులకు
అద్భుతానేకవిధ విధా ♦ నాద్భుతు నినుఁ
బొగడ నెవఁడోపు నద్భుతం ♦ బుగ ననంతా.

౧౮. అంబురుహలోచనాస్య ల ♦ బ్ధాధివాస
మధురమదిరారసాస్వాద ♦ మత్తహృదయుఁ
డైన మానవుఁ డేనియు ♦ నవశత నిను
దడవినను బ్రోవవే వాని ♦ దయ ననంతా.

౧౯. జగముల నొనర్పఁ బాలింపఁ ♦ జక్కడంప
నీవ నేర్తువు సర్వేశ్వ ♦ రేశ్వరుండ
వజుఁడ వవ్యక్తుఁడ వనాది ♦ వాదిపూరు
షుండ వీ విశ్వమెల్ల నీ ♦ సొమ్మనంతా.

౨౦. బ్రహ్మశర్వాది దైవత ♦ ప్రవరు లరయ
నీదు సృజ్యవర్గంబులై ♦ నెగడుకతన
నిన్ను మించినవాఁడును ♦ నిన్నుబోలఁ
గలుగువాఁ డెటఁ గల్గడు ♦ గా యనంతా.

౨౧. తాత యెవ్వని పొక్కిలి ♦ తమ్మిఁ గల్గి
బయలు వెడలంగ నేరక ♦ బిమ్మరిల్లఁ
దపముఁ గావింపు మని యాఁక ♦ దయ దలిర్ప
నిడియె నాతండ వీవెకా ♦ వే యనంతా.

౨౨. తండ్రితలఁ గొట్టి బ్రమ్మెత ♦ దవుల వెంట
బికిర మెత్తుచుఁ ద్రిమ్మరు ♦ పిచ్చివాని
కెలమి నిల్లాలిచే బిచ్చ ♦ మిడగఁ జేసి
యిడుములను దీర్చి మును బ్రోవ ♦ వే యనంతా.

౨౩. అండములు నండవర్తులు ♦ నావృతులును
బ్రకృతిగుణములు నాత్మయుఁ ♦ బరమపదముఁ
బరమ తమమగు బ్ర ♦ హ్మంబు నరయ భవదు
దంచిత విభూతు లివియెల్ల ♦ నౌ ననంతా.

౨౪. కనుల వినియెదు వీనుగు ♦ లను గనియెదు
జిహ్వచే మూరుకొనియెదు ♦ చే బలుకెదు
కామకారివి నీవు నీ ♦ కరణములకు
నయము సార్వపథీనత్వ ♦ ణం బనంతా.

౨౫. రేవెలుంగును వేవెల్గు ♦ రిక్కలరయ
నెవని తేజంబునందుట ♦ నిద్ధదీప్త
లగుచు వెలుగొందు ననయంబు ♦ గగనవీథి
నెలమి నవ్వాని నెంచెద ♦ నేద ననంతా.

౨౬. మూర్ధ మనలుండు లోచనం ♦ బులు శశాంక
భాస్కరులు శ్రుతులాశలు ♦ వాక్కు శ్రుతులు
ప్రాణము సమీరణుండు వి ♦ శ్వంబు హృదయ
మవని యంఘ్రులు నీకగుఁ ♦ గా యనంతా

౨౭. ఒనర బ్రహ్మంబు క్షత్రంబు ♦ నోదనముగ
మృత్యు వుపసేచనంబుగా ♦ మెసవునట్టి
సర్వశక్తివి నీవని ♦ చక్క దెలియ
నోపిన వివేకనిధి యెవ్వఁ ♦ డో యనంతా.

౨౮. నీదు రూపంబు విశ్వంబు ♦ నీవు విశ్వ
రూపుఁడవు కార్యకారణ ♦ రూపుఁడవును
పారమార్థిక భేదంబు ♦ వస్తుయుక్తి
నైకరూప్యము నీయెడ ♦ నగు ననంతా.

౨౯. అరయ దేశ మహాప్రాకృత ♦ మై తనర్చు
నట్టి వేకద భూషణా ♦ స్త్రావళులును
అట్టి దగు దివ్యవిగ్రహ ♦ మైనఁ బ్రాకృ
తాత్మయుక్తి నీ కెటు లర్హ ♦ మా యనంతా.

౩౦. దూర దేశస్థుఁడ వనియో ♦ దూరబంధు
వనియొకో దూరసంబంధి ♦ వనియొకాక
దూరు లగుటనో యరువురుఁ ♦ దారు నిన్ను
దూరముగఁ జూతు రకృతులు ♦ తోఁడి యనంతా.

౩౧. ద్యోవు మూర్ధము వీతిహో ♦ త్రుఁడు ముఖము
చంద్రసూర్యులు నేత్రముల్ ♦ శ్రవణములు ది
శలు నభము నాభి చరణముల్ ♦ క్షితియు ననిలుఁ
డసువుగా విశ్వమయుఁడ వీ ♦ వగు దనంతా.

౩౨. ఒలయువో సూర్యచంద్రస ♦ దుద్ధదీప్తు
లెచట నీ భూనభంబులు ♦ నెలయ రావో
ఆత్మదివ్యప్రభాభాసి ♦ తాస్త్రరాళ
మైన యచ్చోటు నీకిర ♦ వగు ననన్తా.

౩౩. సూరులెల్లరు నిను గొల్చు ♦ వారుగాగ
భోగిరాడ్భోగ పర్యంక ♦ భాగమునను
సిరియు భూనీళ లెడయక ♦ చేర్వనుండ
నెలిమిఁ బేరోలగంబుండె ♦ దే యనంతా.

౩౪. మందహాసంబు కెమ్మోవి ♦ సందడింప
భూవిలాస మనోజ్ఞవి ♦ లోకనముల
మధురమధురాక్షరోక్తుల ♦ మొదలించు
నీను నెమ్మోము నెంచెద ♦ నెటి ననంతా.

౩౫. మేఘనీలిమ నేలు నీ ♦ మేనిడాలు
చందురుని గేరు నెమ్మోము ♦ చంద మరయ
కమలదలముల జిగిఁ గేరు ♦ కనులతీరు
నీదురూపు మారునిత్రోపు ♦ నిజ మనంతా.

౩౬. ఎప్పు డేయాశ్రితున కేమి ♦ యెడరుగల్గి
యేమి మొఱ్ఱవెట్టునో విన ♦ నెద నటంచు
పరమధామంబు విడనాడి ♦ పాలకడలిఁ
గాఁపురము చేరినాడవు ♦ గా యనంతా.

౩౭. పాలసంద్రంపు దరఁగల ♦ బలువగురొద
నరువిగాక దాసుల కుయి ♦ నాలకింప
వేఙ్కటాచలమునఁ జేరి ♦ వివిధగతుల
విహరణంబులఁ దేలుదు ♦ వే యనంతా.

౩౮. వేగుజామున మేల్కాంచి ♦ వేఙ్కటాద్రి
వేఙ్కటాద్రి యటంచన్న ♦ వేనవేలు
జన్మముల నొనర్చినట్టి ♦ పాపంబు లెల్లఁ
బంచబంగాళములుగఁ బర్వ ♦ వే యనంతా.

౩౯. ఎక్కినను వేఙ్కటాచల ♦ మెక్కవలయుఁ
గాంచినను వేఙ్కటేశుని ♦ గాంచవలయు
మ్రొక్కినను శ్రీనివాసుని ♦ మ్రొక్కవలయు
నితరులను గొల్వ నేమగు ♦ నిల ననంతా.

౪౦. లలిని వేంకటశైలంబు ♦ వలనుదిరిగి
ప్రత్యహము నంజలియొనర్చు ♦ భాగ్యవంతుఁ
డైహికాముష్మిక సుఖంబు ♦ లందు టరుదె
చిక్క వేఙ్కటేశుఁడె వాని ♦ చే ననంతా.

౪౧. యాత్రయన వేఙ్కటాచల ♦ యాత్రయ యగు
నితరయాత్రలు యాత్రలే ♦ యెంచిచూడ
దైవమన వేఙ్కటేశుఁడె ♦ దైవమగును
గాక యొండును దైవంబె ♦ కా యనంతా.

౪౨. శ్రీనివాసా యటంచును ♦ జిత్తమలరఁ
బలుక నేర్చిన యవ్వాని ♦ భాగ్యగరిమ
వేయినోరులఁ బేర్కొన ♦ వెలఁచుఁ జిలువ
ఱేఁడనిన నొండ్లు తెలియువా ♦ రే యనంతా.

౪౩. తండ్రి శ్రీనివాసుఁడు మాకుఁ ♦ దల్లి సిరియు
బాంధవులు వేఙ్కటాచల ♦ వాసు లగుదు
రెల్ల సంపదలును వేఙ్క ♦ టేశుపాద
కమలసేవయె వేఱొండు ♦ గా దనంతా.

౪౪. చిక్కులను దవిలియెన నో ♦ శ్రీనివాస
యనుచు బిలచినవారల ♦ యార్తిఁ దీర్చి
విడక వెంబడిబడి బ్రోతు ♦ వెడపక లలి
నెన్న వాత్సల్యవార్ధి వీ ♦ వే యనంతా.

౪౫. మహిని శునకము తనయజ ♦ మానుని యెడఁ
జూపు విశ్వాసమును జక్క ♦ జూచియైన
నెలమి నీయెడ విశ్వాస ♦ మించుకైనఁ
గట్టిగా నిల్పఁజాలము ♦ గా యనంతా.

౪౬. 'నేనునే' నని పైఁబడు ♦ నిన్నుమాని
క్షుద్రదైవంబులను గొల్చు ♦ క్షుద్రుఁడరయ
కామధేనువు డాసినఁ ♦ గాదటంచుఁ
గరభమును బిదికెడువాడు ♦ గా యనంతా.

౪౭. మొదలఁ దారంబు గూర్చి న ♦ మోయుటంచు
నేఙ్కటేశపదమ్మున ♦ వేడ్కమీఱ
సంప్రదానంబుఁ జేరిచి ♦ సరసరీతి
నోడువనేర్చిన నెలఁ జే ♦ పడు ననంతా.

౪౮. వలదు చతురాస్యలోక ని ♦ వాససుఖము
వలదు జన్మంబు నిర్జర ♦ వరులలోన
వలయు వేఙ్కటశైల ని ♦ వాసమెపుడు
వలయుఁ దృణజన్మమైన నా ♦ వల ననంతా.

౪౯. హరిగిరు లనన్తు లౌటచే ♦ నాహ్వయము ల
నన్తములు సుగుణములు న ♦ నన్తములు మ
హిమ లనన్తములు సుచరి ♦ తము లనన్త
ములయి బొల్తురెప్డు నైక్య ♦ ముగ ననంతా.

౫౦. వేఙ్కటాచల మెక్కుచో ♦ వేడ్కఁ బ్రజలు
వేఙ్కటాచలరమణ గో ♦ విందయనుచుఁ
బేరెలుంగున వేమాఱు ♦ బిల్చువేళ
గగగుఁగాదె నీమది నీరు ♦ గా ననంతా.

౫౧. చిన్ని చిలుకను బెంచి శ్రీ ♦ శ్రీనివాస
యనుచుఁ బలుకఁగనేర్పి నె ♦ మ్మన మలరఁగ
మఱియు నాపల్కులనె విని ♦ మను మనుజుల
కరయఁగా నీవు కొంగుబం ♦ గరు వనంతా.

౫౨. మత్తగజమును జూచెడి ♦ మాడ్కిఁ జక్క
రాజవర్యుని గనియెడి ♦ రవణఁ జిన్ని
కందువను గాంచు తేవ నీ ♦ గరము వెఱగు
బత్తి వేడ్కలఁ గొల్వగా ♦ వలె ననంతా.

౪౩. గరులోలసి యుండినను మాకుఁ ♦ గరము వేడ్కఁ
బ్రత్యహము నిన్నుఁ సేవింప ♦ వచ్చుఁగాదె
కలకరివిధాత మమ్మిట్లు ♦ కల్గఁజేసి
యెల్లదెఱఁగులఁ గికురించు ♦ నే యనంతా.

౪౪. నీవు మొదలనె కికురించి ♦ నీదుకొండ
దండఁ జేరఁగ నీయక ♦ దవ్వుగాఁగ
ద్రోచితివి మమ్ము నైన నిఁక ♦ దూరనేల
యరయ మాయదృష్టమ యన ♦ నో యనంతా.

౪౫. పరమపదనాథుఁడఁట ధరఁ ♦ బ్రజల బ్రోచు
వేడ్క నిరవున్నవాఁడట ♦ వేఙ్కటాద్రి
శిఖరమున నిత్యముక్తులు ♦ చేరికొల్వ
నతని గృతులు సేవించు వా ♦ రట యనంతా.

౪౬. ఈ జగంబున నెల్లరు ♦ నెల్లవేళ
లేగి గాంచఁగఁ దగుచోట ♦ నిరవు సేరి
నట్టి నిను గాంచనేరని ♦ యకృతిపాప
భరము నెన్న నెవ్వఁడు చాలు ♦ వాఁ డనంతా.

౪౭. తావకీనపదక్రమ ♦ ధన్యసరణి
కటకతటదర్శనీయ వే ♦ ఙ్కటమహీధ్ర
శిఖరమున గాపురమ్ముగాఁ ♦ జేరువాని
భాగ్య మెవ్వాఁడు బేర్కొను ♦ వాఁ డనంతా.

౪౮. స్వశిఖరాగ్రసమాలంబి ♦ సజలజలద
దర్శనసముచితోల్లాస ♦ తతసుబర్హి
బర్హిషడ్జస్వనాకులో ♦ పవననివహా
దర్శనీయంబు వేంకట ♦ ధర మనంతా.

౫౯. అమి అజల హీను అఘ్ఘణ ♦ హారరయణ
నిచ్చు జొవ్వణ సుకుమార ♦ నీలవర్ణ
యనుచు విద్యాధరీనివ ♦ హంబు పాడ
నెలమి విని సంతసింపుదు ♦ వీ వనంతా.

౬౦. స్వర్ణముఖరీసరిత్తటో ♦ పవనపవన
సంచరణ మెంతదాక నా ♦ చాయనుండు
వారి పీనుల రవిసుత ♦ వాహఘంటి
కానినాదము లొలయవు ♦ గా యనంతా.

౬౧. మొలకనవ్వు కెమ్మోవిని ♦ ముద్దుగుల్కఁ
గరుణ దొలుకాడు చూడ్కులఁ ♦ గ్రాలు నీదు
నెమ్మొగము నెమ్మి మదిఁ గాంచు ♦ నేరుపరులు
కాలుఁ గలనైనఁ గాంచరు ♦ గా యనంతా.

౬౨. శేషభూధరవాస యో ♦ శ్రీనివాస
కావు మని వేఁడువారల ♦ కర్ణ పదవిఁ
గాలభటభీకరాటోప ♦ గర్జనములు
గలయ నేతేరఁ జాలవు ♦ గా యనంతా.

౬౩. నీలగోక్షీరధారోత్థ ♦ నిర్మలాత్మ
దివ్యమంగళవిగ్రహాలు ♦ దివ్యభూష
ణాస్తృ నిను బొడగాంచుట ♦ కన్న నొండు
సుకృత మెయ్యదియును లేదు ♦ సూ యనంతా.

౬౪. ప్రణయబహుమాన లబ్ధేంది ♦ రాపదాబ్జ
యావకరసార్ద్ర ముద్రిణా ♦ యతకిరీట
రత్నరోచిఃప్రరోహ నీ ♦ రాజితాస్య
మితఁడె పరతత్త్వ మని దెల్పు ♦ నెపు డనంతా.

౬౫. సర్వవేదంబులును గూడి ♦ చక్క నిన్నె
పరమతత్త్వ మటంచును ♦ బల్కఁ గుమతు
లొండొరులో నిను సరిఁబోల్తు ♦ రొప్ప నగునె
హస్తిమశకాంతరంబగు ♦ నది యనంతా.

౬౬. సిరి యురంబున నిరవుగఁ ♦ జేరి యునయ
మితఁడె సర్వేశ్వరుం డని ♦ యెలమిఁ దెలుపఁ
దెలియక తమోంధు లొండులఁ ♦ గొలుతు రకట
బ్రమసి పరతత్త్వము లటంచు ♦ రహి ననంతా.

౬౭. కరుణఁదొలికెడి చూడ్కులఁ ♦ గలసి మెలసి
చిరునగవు కెంపువాతెఱఁ ♦ జిందులాడ
కమ్రకస్తూరితిలకంబు ♦ గ్రాలు నీదు
నెమ్మొగము నాదుమదిఁ బాయు ♦ నే యనంతా.

౬౮. ప్రణయపరిరంభ సమయేంది ♦ రాకరాబ్జ
కంకవలయరేఖాసమా ♦ క్రాంతమగుచు
కంబుసబ్రహ్మచారియై ♦ గ్రాలు నీదు
గళము నామది నలరించుఁ ♦ గా యనంతా.

౬౯. ఇంక నాశ్రితపరిపంథు ♦ లెల్లరు వడి
సమయుదు రటంచు దెల్పెడి ♦ జాడదోఁప
శంఖచక్రంబులను బట్టి ♦ జానుమీరు
నీదు కేల్గవ నెంచెద ♦ నెఱి ననంతా.

౭౦. ఆశ్రయింపుఁడీ పదముల ♦ నాశ్రయింప
భవపయోనిధి మోకాటి ♦ బంటియ యగు
ననుచు దెల్పెడు నా యభ ♦ యాంకజాను
ఘటితహస్తంబు లొప్పెడి ♦ గా యనంతా.

౨౧. కౌస్తుభమణిప్రవేక ము ♦ కాన్తులతావి
భాసురంబును లక్ష్మీని ♦ వాసము నయి
యంటి శ్రీవత్సచిహ్నంబు ♦ హావణుఁజూపు
నీదు పేరెద మదిఁ బాయు ♦ నే యనంతా.

౨౨. తొల్లి వేత్రలయిరవులఁ ♦ దూరి చూర
గొన్న వెన్న పాల్పెరుగులఁ ♦ గోరి త్రావి
యెల్లలోకంబులను మ్రింగి ♦ యెలమిఁ బెంచి
నట్టి నీబొజ్జఁ బొగడఁగ ♦ నౌ ననంతా.

౨౩. కరభకరికర రంభాప్ర ♦ కాండ భూరి
గర్వనిర్వాపణోద్దామ ♦ కామనీయ
కములు పీతాంబరాలంకృ ♦ తములు నగుచు
నవరుమీరెడి నీదు నూ ♦ రువు లనంతా.

౨౪. కలమగర్భంబులను గామ ♦ కాహళులను
బరువడి నిజాభిరూప్యద ♦ ర్పమున గెలుచు
నీదు జంఘులఁ గాంచిన ♦ నెమ్మి జనన
సరణి జంఘాలతను బొందు ♦ దురె యనంతా.

౨౫. రమ్యమంజీరనినదమి ♦ శ్రశశ్రుతిప్ర
ణాదముగ మాటికిని నట ♦ నంబు సల్పు
నీదు పదపంకజంబుల ♦ నెమ్మనమున
నిలిపి నిచ్చలఁ మ్రొక్కెద ♦ లలి ననంతా.

౨౬. తొలుత నెయ్యది ముజ్జగం ♦ బులను గొలిచె
మోచుఁ దొలిబల్కు లెద్దాని ♦ ముదముతోడ
నట్టి భవదీయపదయుగి ♦ నలరు వేడ్క
నాశ్రయించెద బరువడి ♦ నజ యనంతా.

౨౭. బాల్యమెల్లను గ్రీడల ♦ పాలుగాఁగ
జవ్వనము విషయాసక్తిఁ ♦ జక్కఁ జనగ
వార్ధకంబెల్ల వంతల ♦ వలనఁ జివుక
నొనర నిను గాంచు టెప్పుడో ♦ కో యనంతా.

౨౮. తాను బ్రతికినదినముల ♦ లోన నొక్క
నిముసమైనను నిను మది ♦ నిల్పుకున్న
వాని జన్మంబు జన్మమే ♦ వసుధలోన
నెన్న వానిది యొక బ్రతు ♦ కే యనంతా.

౨౯. చంచలావిలసితంబు ల ♦ టంచు దెలిసి
చంచలాక్షుల సంగతిఁ ♦ జన దిఁక నని
యెంచి మది నిల్పవలె నన్న ♦ నించుకవడి
యేని నిల్వక బఱచుగ ♦ దే యనంతా.

౩౦. వలుద చన్గవపోణిమి ♦ వాడి వాలు
చూపులును నును లేనవ్వు ♦ సొంపుమీఱు
మోముదమ్ములఁ గనుగొని ♦ ముగ్ధియులకె
కైవసముగాఁగ నుంటిని ♦ గా యనంతా.

౩౧. దబ్బరలఁ బల్కితి నొకింత ♦ దలకక మది
లాతిచెలువలఁ గోరితి ♦ లజ్జవిడి
యొరుల సొమ్ము మెలఁ దోచితి ♦ నోట లేక
నీదుముంగల నిలచితి ♦ నే డనంతా.

౩౨. ఎలమిఁ గరుణామృతరసంబుఁ ♦ దొలుకుచూడ్కి
నొక్కయించుక నాపయి ♦ నొలయఁ జేయు
మయ్య మాయయ్య వెరవులే ♦ దయ్య యొంకు
నిన్నె నమ్మితిగాదయ్య ♦ నెఱె ననంతా.

౧౩. చేసితిని దుండగంబులఁ ♦ జేయుచుంటి
జేయనుంటి నిక్కమును ♦ జెప్పినాడ
మెచ్చి బ్రోచినఁ ద్రోచిన ♦ నెచ్చినకసి
నీవు గాకేమి సేయుదు ♦ నే ననంతా.

౧౪. కలలనేగాని కల్వరిం ♦ తలనెగాని
నిన్నుదక్క వేఱొండుల ♦ నెన్నఁడేని
ఎన్ని యుంకునె నామది ♦ యెఱుఁగవా కొ-
యిప్పుడల్గిన నేమగు ♦ నీవనంతా.

౧౫. అకట నాదు దుండగముల ♦ నరయ నిన్నుఁ
దలఁప దగుదునె నేనంచు ♦ దత్తరింతు
గాక నీదుగుణంబులఁ ♦ గలయఁ గొల్వ
దగుదునని యూరడిల్లుట ♦ తగ వనంతా.

౧౬. ఆరగించెడిపట్టున ♦ గూరుచున్న
యట్టితఱి మాటలాడెడి ♦ యనువున రహి
నాటలాడెడు వేళల ♦ నైన నిన్ను
మఱచి తెలపక యుంటినే ♦ మది ననంతా.

౧౭. అంబరీషుని భవదీయు ♦ నలయఁ జేయు
మౌనివరు గర్వమెడఁబాపి ♦ మనిచినట్టి
దివ్యసంకల్పమయమగు ♦ దివ్య హేతి
కిపుడు వాడి దఱుఁగదు గ ♦ దే యనంతా.

౧౮. కాసులార్జించువానికిఁ ♦ గడిమి తఱుఁగు
నెల్ల యెడల మోమోటంబు ♦ లెచ్చు కతన
నెవరి నేమన్న నేమొకో ♦ యేమొ యనుచుఁ
గరము నెమ్మది గొంకెడి ♦ గా యనంతా.

౫౯. లంచగొండి వీవగుట ద ♦ లంచి వేడ్క
లంచముగఁ బాపముల నిడ ♦ నెంచినంతె
పంచబంగాళముగ నడ ♦ తెంచె నవియు
నింక నేనేమి చేయుదు ♦ నిపు డనంతా.

౬౦. నీదురిపుల నడంపగ ♦ నీకొకండు
చెవుల నిల్లుగట్టుక పోరి ♦ చెప్పవలసె
నపుర యింత పరాకు నీ ♦ కగునె భక్త
వత్సలత యెట కేగెని ♦ వ్వడి ననంతా.

౬౧. కల్పభూరుహాపల్లవ ♦ గర్వహరము
లగుచు నలరారు నీదుప ♦ దాంబుజముల
నాశ్రయింప విరోధిచ ♦ యంబు దానె
యణఁగు నన గోరుటది తప్పె ♦ యా ననంతా.

౬౨. తెలిసి తెలియక చేసిన ♦ తీఁపురముల
నెల్ల నీదు మనంబున ♦ నిడక నెమ్మి
నన్ను మన్ననఁగావు మ ♦ నాథనాథ
యింక వెరవొం డెఱుంగఁ ♦ గదే యనంతా.

౬౩. నీవు వాత్సల్యనిధివౌట ♦ నిక్కమేని
యెన్నరాని దుండగముల ♦ నెపుడుజేయు
మమ్ముబోంట్ల మన్ననచేసి ♦ మన్పకున్న
నింక వాత్సల్యమున కెద్ది ♦ యిర వనంతా.

౬౪. ఎలమిఁ బ్రోచినఁ ద్రోచిన ♦ నెంతయు నెడ
నీదు పదపద్మముల విడ ♦ నేర నయ్యొ
నిక్కమియ్యది యింకను ♦ నీదు చిత్త
మావలను నాదు భాగ్యము ♦ నో ననంతా.

౯౫. ఒగిని నిన్నుఁ గొల్చినవెకాని ♦ తగదు బ్రోవ
ననుచు దలఁచితి వేని నీ ♦ మనమునఁ దగు
జ్ఞానభక్తిశక్తుల నిచ్చి ♦ చక్క నంత
రాయకులఁ బారదోలు మీ ♦ వే యనంతా.

౯౬. తండ్రివగు నీవు కినిసినఁ ♦ దల్లి సిరియు
నలుక బ్రోవగఁ దాఁజెప్ప ♦ దాయె నేమొ
కెరలి యాచార్యులు నను నుపే ♦ క్షించిరేమొ
యరయ నాయదృష్టము నన ♦ నే ననంతా.

౯౭. వెన్నఁబోలు నీనెమ్మది ♦ నెన్న నిపుడు
కటికఱాయిగఁ జేసితిఁ ♦ గట్టిఁడినయి
కలిమిచెలువయు నొక్కింత ♦ గలఁకఁదీర్చి
కరుణ గల్గగఁ జేయదు ♦ గా యనంతా.

౯౮. తండ్రి హితపరుఁ డగుటఁ దాఁ ♦ దనయుఁ గినియఁ
దల్లి ప్రియపరయగుచుఁ దాఁ ♦ దనయు కపుడు
విభుని నెమ్మది కలఁగుడు ♦ వేగఁదీర్చి
కరుణఁ దనదు కుఱ్ఱని బ్రోచుఁ ♦ గా యనంతా.

౯౯. సిరికిఁ దెలుపవుగాక నా ♦ చిన్ని విన్న
పంబు వినియుండదే యింత ♦ వట్టు వినిన
నీచిఱుతనేరమున కిట్టు ♦ లీవు గినియ
నురక చూచుచు నుండునో ♦ కో యనంతా.

౧౦౦. మింటికెంతయు వ్రేగులై ♦ మెలఁగు వేల్పు
పిండులను గొల్చు వేడుక ♦ మెండుకొనదు
నాదు నెమ్మది నింక నీ ♦ పాదపద్మ
భక్తిఁ బరఁగింపవే బరు ♦ వడి ననంతా.

౧౦౧. పట్టినాఁడను నీపద ♦ పంకజములఁ
గొట్టినాఁడను పాతక ♦ కోటిఁ దూలఁ
గట్టినాఁడను గురువర్య ♦ కరుణ మూట
నెట్టు లీక ననుఁ జెయి వీడె ♦ దీ వనంతా.

౧౦౨. వకులభూషణముఖ గురు ♦ వర్యులు మన
వాదుఁ దీర్పఁగఁ జాలిన ♦ వారు గారె
వారలకుఁ దెల్పు వారలే ♦ వలననన్ను
నదియె మన కిర్వురకు నొప్ప ♦ నగు ననంతా.

౧౦౩. అరయఁ బలునాళ్లు జన్మల ♦ కైన మాన
రాని దీమనతగులంబు ♦ గాన నీవు
వీడినను నేను వీడిన ♦ విడఁగఁ జాల
దింత మదిఁ దెలియఁగ నేర ♦ వే యనంతా.

౧౦౪. నాథ యామున సంయమి ♦ నాథ పాద
పంకరుహనిత్యసంబంధ ♦ నాసితు నను
గెరలి యిమ్మెయి మది నుపే ♦ క్షించితేని
గలయు నపదూఱు కెయ్యది ♦ గడి యనంతా.

౧౦౫. కాక దమఘోషసూనులఁ ♦ గాచినట్టి
నీదు క్షమకును దూరమై ♦ నెగడు దుండ
గములు గల్గునె యెయ్యెడఁ ♦ గాని దెలుపు
మీవె యారసి నెమ్మది ♦ నిపు డనంతా.

౧౦౬. నీదుపదలఁ బట్టితి ♦ నీదు వాని
నింక ననుఁబ్రోవు మంచన ♦ నేమిపల్క
వగట ననుదక్క నెల్లర ♦ నరసి బ్రోవఁ
బ్రతినబట్టితివేమొ తెల్పు ♦ వే యనంతా.

౧౦౭. రహి నిపుడు త్రివిధాపచా ♦ రములనుండి
మరలఁజాల నపారత ♦ మఃప్రసరుఁడ
జాల్ముఁడ ననన్యగతి నకిం ♦ చనుఁడ నీదు
పదములను శరణుజొచ్చితిఁ ♦ బడి ననంతా.

౧౦౮. అరయఁ బాపీయసుఁడను నే ♦ నైన నిన్ను
శరణుగోర నుపేక్షింపఁ ♦ జనదు నీకుఁ
గలుగ నీజ్ఞానశక్త్యను ♦ కంప లిపుడు
నాదు పాప మొులయరాదు ♦ న న్ననంతా.

౧౦౯. ఏమియెఱుఁగని బాలుచే ♦ నీశతకము
నెటులు పలికించినాఁడవో ♦ యెలమి నట్టు
లీవె చేకొని ప్రోవ్వ మ ♦ మ్మెప్పుడు నీదు
చరణకమలములె శరణు ♦ శరణనన్తా.


అ న ం త శ త క ము

సంపూర్ణము.

శ్రీహయగ్రీవాయనమః.

# గోవిందశతకము.

## కందపద్యములు.



శ్రీసత్యా భీష్మసుతా
భూరిసంజ్ఞానుచర సకల ♦ భువనానందా
తారిసితశాస్త్రవబృందా
శ్రీసేవిత మధురబృంద ♦ శ్రీగోవిందా.

౨. సత్యాపదపరిణామ
పరిత్యంచిత సబహుమాన ♦ లాక్షాంక మహా
స్నత్య మణిమాలినవ్య
ద్యుత్యధిగమితాధిరాజ్య ♦ యుతి గోవిందా.

౩. ఏపేరున నిన్నుఁ బిలిచినఁ
బ్రాపయి వలువల నొసంగి ♦ ద్రౌపదికి రహిఁ
రాపడితి వప్పుదీరుప
నోపని నిరుపేదపగిది ♦ నో గోవిందా.

౪. ఒకతెరుఁ జనుకట్టయి వే
ఱొకతెఱకు మానికపుఁగోరివ ♦ యొప్పిదుచును వే
రొకరితె కందియ యగు ని
న్నొకపహి నూహింపనగునొ ♦ కో గోవిందా.

౫. మాటికి వ్రేతలకన్నుల
కాటుక రేక యని వేడ్కఁ ♦ గాంతురు నిన్నా
బోటులచనుగవఁ బూసిన
నేటగు కస్తురిగ నెంతు ♦ నే గోవిందా.

౬. బృందావనపరితోశ్రీ
సందానితపారిజాత ♦ సౌమనసరజ
స్స్యందవ్రజయువతీపద
విందా మము వేడ్కఁ బ్రోవ ♦ వే గోవిందా.

౭. ఘనజఘనముఖర మేఖల
యనఁదగి యొక చెలికిఁ బైట ♦ నమరిన పైతా
ణి నెఱిఁ దనరితివి యొండొక
ననఁబోఁడికి నింతచుల్క ♦ నా గోవిందా.

౮. అనుడుబిళ్లయు మేలగు
పానుపు నీవేని యుల్ల ♦ పై దలులకు ని
న్నానయమునఁ బావలటం
చేనన ననుఁ గోపగింతు ♦ వే గోవిందా.

౯. చిలువలఱేఁ డెవ్వఁడువునఁ
గలరూపులఁ దాల్చి నిన్నుఁ ♦ గాటపుకూర్మిఁ
గొలిచెడి నీవా వహి వ్రే
తలఁ గొలిచితి వన్న నొప్ప ♦ దా గోవిందా.

౧౦. సకలభువనాధిరాజ్య
ప్రకటయశోవిభవ మేడ ♦ వల్లవవనితా
భ్రుకుటికౌటిల్యసాధ్వస
వికలత్వం బేడ దెల్ప ♦ వే గోవిందా.

౧౧. గోవర్ధనోద్ధరణ పరి
భావితపురుహూతవర్ష ♦ భరరక్షితగో
గోవల్లభ వల్లవజన
మావల్లభ మమ్ముఁ బ్రోవు ♦ మా గోవిందా.

౧౨. గోపయువతీవిహారో
ద్దీపితమన్మథరహస్య ♦ దివ్యవధూటీ
ప్రాపిత మోహన లీలా
స్వాపసమానుష్యసుమన ♦ సా గోవిందా.

౧౩. యమునాసైకతసాక్షిక
సుమనోద్వంద్వాభినంద్య ♦ సుమశరలీలా
క్రమపరితోషితవల్లవ
రమణీపరిచరణనిత్య ♦ రత గోవిందా.

౧౪. చిరవిస్మృతబంధక్రమ
సురమిథునాచార్యకత్వ ♦ సురభిలపులినో
త్తరకాలిన్దీపరిసర
పరిచితకాన్తార కుతుక ♦ భర గోవిందా.

౧౫. చల్లనిరాగము నీవల
పిల్లనగ్రోలునను బాడఁ ♦ బ్రేమాంధత నా
వల్లవయువతులు పతులను
నొల్లరయిరి సుతుల హితుల ♦ నోగి గోవిందా.

౧౬. చరణసరోరుహముద్రా
పరిశోభితపులినభాగ ♦ పావనయమునా
పరిసరమున నినుఁ గాంచుచు
నిరవుండగ మాకుఁ గల్గు ♦ నే గోవిందా.

౧౭. గోపకు లేవగ నోచిరొ
గోపతిముకుటంబు సోఁక ♦ గూడని దివ్య
శ్రీపాదంబులు సోఁకిన
యాపట్టుల నిరవుకొనుట ♦ కై గోవిందా.

౧౮. మురలీగానార్ద్రపులిన
సరణుల రే యొంటి నరయు ♦ చానల నీవా
వరుసఁ గికురించి వేఁచితి
వరయుగ నీమనము చట్టె ♦ యా గోవిందా.

౧౯. విరహాసహాంగకంబులఁ
దరణిసుతామధ్యపులిన ♦ తలి నొత్తుచు నా
వరయువతులు నిన్నగసినఁ
గరుగవె నిలువెల్ల నీరు ♦ గా గోవిందా.

౨౦. రాసక్రీడావసరో
ల్లాసవ్రజసుందరీవి ♦ లాసము లెంతే
నాసఁగొలుపఁ బలు తెఱఁగులఁ
బై సరములఁ గూడి యాడ ♦ వా గోవిందా.

౨౧. తలఁ బింఛదామ మురమునఁ
గలసిన గురివెంద పేరు ♦ కౌనున మొలనూ
లొలసిన చిరుగంటలు జిలి
బిలిగ నలియ నాటలాడ ♦ వే గోవిందా.

౨౨. చెలువల చేత న్నందియుఁ
దలవంపని నెమ్మనమునఁ ♦ దలపోయవు సి
గ్గిలవు దలంక వొకింతయుఁ
గలయుఁగ నీజాడ వింత ♦ గా గోవిందా.

౨౩. తిట్టువడి మదినిఁ గలఁగవు
గట్టువడియు నొక్కచోటఁ ♦ గాలూనవు నీ
పట్టిన పట్టు న్విడవు
దిట్టవు నిన్నీవు తెలియు ♦ దే గోవిందా.

౨౪. తిట్టినఁ బొగడ్తయగు మదిఁ
దొట్టిన కూరిమి మఱొండు ♦ త్రోవన నిన్నుఁ
నెట్టనఁ బొగడం దొడఁగినఁ
దిట్టగు భక్తియన నట్టి ♦ దే గోవిందా.

౨౫. అంటిన ప్రేముడి నెమ్మది
గెంటిన గెంటుసములాడి ♦ గేడించిన నీ
గొంటుతనంబున నీమది
గంటగిలెడి జాడ నేర్చు ♦ గా గోవిందా.

౨౬. సరవిని మఱందినని నిను
సరసఁ బిలిచి పనులఁ జెప్పి ♦ సరగునఁ బుత్తెం
చిరి యింతె చాలునని కురు
వరుపాలికిఁ బఱవఁ జూతు ♦ వా గోవిందా.

౨౭. మేనమఱందియటంచును
బూనికె మెయి దేరఁదోలఁ ♦ బోయితి వారా
యా నీమది వాత్సల్యము
నేను బేరుకొనఁగ నేర్తు ♦ నే గోవిందా.

౨౮. సరివారిలోన జుల్కన
సరిగాదని నెమ్మనమునఁ ♦ జక్క దెలియవే
వరుస నన్నింటి కేనని
బరువడి సికజార బరతు ♦ వా గోవిందా.

౨౯. నీదగు విరాట్స్వరూపముఁ
ధాఁ దనియఁగఁ గాంచియైన ♦ దప్పక నుదురా
నోదల దాల్పఁగ మది నను
వేదిపుట్టించకు దలఁచె ♦ నే గోవిందా.

౩౦. మావులఁగోలెం గవ్వడి
నీవావహిం గోలనడిచి ♦ హింతవులఁ దెల్పం
దా విని యవ్వడి యేగిన
నేనహి నిను గాంచెఁ దెల్ప ♦ వే గోవిందా.

౩౧. నీకన్న బోధితువు గాకీ
మావహిఁ గని బోధితువన్న ♦ మాట హులికియాఁ
గావున నెమ్మది నన్నిఁక
కీవని తెలియుటయె మేల్గ ♦ దే గోవిందా.

౩౨. సందియ ముజ్జగిలఁగ నా
నందముతో నీవె యర్థ ♦ మానతి యిమ్మా
యందఱిలో గీతాంతిను
సందానితపద్యమున కె ♦ సగ గోవిందా.

౩౩. విచ్చలవిడి పద్యంబున
కచ్చువడినజాడ నివియ ♦ యర్థములంచుం
బెచ్చగు గిన్కం దన్నిక
చచ్చిన నటు మోమిడవు మ ♦ జా గోవిందా.

౩౪. విశ్వాసశీలి కర్థము
విశ్వాసి కనర్థమనుచు ♦ వేనోళ్లను దా
విశ్వాసమిడక బల్కఁగె
విశ్వగురుం డపుడె కాదు ♦ విడి గోవిందా.

౩౬. విహితవిషయప్రవృత్తి
యవిహితవిషయవిముఖవృత్తి ♦ వేదవిహిత మా
విహితవిషయవినివృత్తి యు
విహితము శాస్త్రైకాంతసిద్ధ ♦ విధి గోవిందా.

౩౭. విషయపరామర్శంబున
విషయవిషయకప్రవృత్తి ♦ విహితంబగు నా
విషయవిమర్శపరాఙ్ముఖ
విషయవిహితవృత్తి విషమ ♦ విధి గోవిందా.

౩౮. సాంప్రదాయసూద్ధృత
సత్సాంగత్యోపలబ్ధ ♦ సత్కృత్యాంచ
త్సత్త్వంవిస్ఫురద దేశిక
పత్త్రేవాప్రాప్యసిద్ధ ♦ ఫల గోవిందా.

౩౯. పీయూషంబు జనించిన
యాయెడ హాలాహలంబు ♦ నంటె జననమా
యాయెడ నావహి సదస
ద్వ్యాయతి మది నూహసేయ ♦ నౌ గోవిందా.

౪౦. అన్నమె యమృతము మఱి యా
యన్నమె కా విషము పరిణ ♦ తాయువునకు నా
వన్నియ నొకయర్థమె యిరు
వన్నియలకు నంచు దెలియ ♦ వలె గోవిందా.

అర్థము పరమంబైన స
నర్థము సారంబునగు జ ♦ డాత్మునకు వివే
కర్థికి రత్నమువలె నీ
యర్థము మునుమున్నె దెలియ ♦ నౌ గోవిందా.

౪౧. వైష్ణవులయ్యును శాక్తం
భ్రాష్ణులయినవారి నెన్న ♦ బోలునె సచ్ఛ్రీ
వైష్ణవులకు భువనైకవి
భ్రాష్ణువులకు మఱచియైన ♦ భువి గోవిందా.

౪౨. పరమార్థవేత్తలగు గురు
వరుల పదాంభోరుహములు ♦ భవ్యతమభవ
చ్చరణసరోజములును మా
శిరముల కాభరణములగు ♦ శ్రీగోవిందా.

౪౩. ఇతరోపాయాసహవి
శ్రితపరమోపాయరూపు ♦ సులభోపేయా
త్మత సిద్ధఫలతఁ దనరిన
శ్రితిసీమంతమణినిఁ గొల్తు ♦ సూ గోవిందా.

౪౪. హేయప్రతిభటసుగుణా
ధేయుఁ గొలుచునట్టి బుధుఁడు ♦ ధీమాంద్యమునన్
హేయవిషయమునఁ దవులునొ
కో యరుణునిఁ దమము చెందు ♦ నో గోవిందా.

౪౫. అనపాయోపాయోపే
యుని వాత్సల్యైకజలధి ♦ నుపగతసార్వ
జ్ఞుని సర్వశక్తి నంజలి
పనియంత్రితు నిన్నుఁ జూప ♦ నే గోవిందా.

౪౬. ధర్మంబన నెయ్యదియొ యు
ధర్మంబన నెద్దియొ ♦ కొక్క తగఁ దెలియని యా
కర్మమున కేమిసేయుదు
నిర్మర్యాదుండ గొల్తు ♦ నిను గోవిందా.

౪౭. తల్లియుఁ దండ్రియు నొజ్జయు
నెల్ల తెఱంగులను విందు ♦ నీవె యనుచు నీ
యుల్లమున నమ్మియుండితి
నెల్లిదముగ నిపుడు చూతు ♦ వే గోవిందా.

౪౮. ఆభాసబంధువులయెడ
నాభాసప్రేమభరత ♦ నలయుగ నేలా
శ్రీభాసితు నిను బాంధవ
ధీభావనఁ జూడనగుఁ గ ♦ దే గోవిందా.

౪౯. నిరుపధిక బాంధవుఁడ వీ
వరయఁగ భువనముల కెల్ల ♦ నైనను మాయా
పరిభూతులమై నెమ్మది
నొరులను జుట్టలుగ నెంతు ♦ మో గోవిందా.

౫౦. విద్యాధనాభిజనములు
గుద్యోతితదురభిమాన ♦ యోగసముదిత
విద్యాపరిభూతాత్ములు
హృద్యంబుగ నిన్నుఁ గాంతు ♦ రే గోవిందా.

౫౧. అర్థంబుల నార్జింతు స
నర్థంబులఁ జేరనీక ♦ నమ్మొయిని గుటుం
బర్థి నొనరింతు నంచు ని
రర్థకచింత నలయింతు ♦ వా గోవిందా.

౫౨. ఈయాలుబిడ్డ లెట్టులొ
నాయనువున మనుదురంచు ♦ నాదు తలంపే
నేయనువున నేమగుదునొ
కో యని పరికింపనైతి ♦ నో గోవిందా.

౫౩. విడుటకు విడకుండుటకే
వడువును మదిఁ దోపకునికి ♦ వడిఁ గర్మములన్
బౌడద మునింగియు నీదగు
కడపటినుడి నూరడిల్లితిఁ గా ♦ గోవిందా.

౫౪. ఏయేయవి యొనరుపనగు
నాయాపనులఁ దెలియంగ ♦ నానతి నియ్యరా
దే యా వ్యామిశ్రోక్తుల
నే యనయము మమ్ము నేచె ♦ దిటు గోవిందా.

౫౫. ఒకపరి నీనోడి నమ్మక
మొకయించుక గలుగఁజేయు ♦ నొండొకపఱి న
మ్మిక దఱుగఁజేయు నామది
కకటవికటమంచు దోఁచుఁ ♦ గా గోవిందా.

౫౬. నాచిత్తభ్రమ మణఁగఁగ
నీచిత్తభ్రమము నోలయ ♦ నీక దెలుపు మీ
వే చిదచిదీశతత్త్వజ్ఞ
నోచితగీతార్థసార ♦ మొగి గోవిందా.

౫౭. 'కావేరీతోయ'మ్మను
పావనతరపద్యమునకుఁ ♦ బరమార్థంబీ
వేవహి నానతి యిచ్చితొ
యావహి గీతార్థ మొసఁగ ♦ నో గోవిందా.

౫౮. సారతరార్థంబుల నీ
వారసి యెఱిగింపుమయ్య ♦ యనయము ఘూర్ణ
ధారణ మనమున కలవడ
గా రహిఁ గరుణించి మున్ను ♦ గా గోవిందా.

౫౯. పూర్వాచార్యశ్రీసూ
క్త్యర్వాచీనార్థసమితి • నానతియిమ్మా
గుర్వాస్వాధిగతాద్యను
పూర్వింగఁ గరుణించి నాకి • పుడు గోవిందా.

౬౦. నాలుగుపురుషార్థంబుల
వ్రీలఁగ నాద్యంతములు క • లిప్రబలతచే
వాలినపురుషార్థయుగళ
దేలెడి మమ్ముఁ గాంచి గినియు • దే గోవిందా.

౬౧. చెలిపలుకులె ప్రాఁబలుకులు
నలరులవిలుకానిపోరె • యధ్వరములు మా
కెలప్రాయఁపు నెలఁతుకరవ
పలుకులె మంత్రంబు లెంత • వడి గోవిందా.

౬౨. పరధనములో నిజధనములో
యరయక మది వలయువేళ • నర్థిగొనుచు నే
వరుసనొ గొరవడకుండగ
నురవడి వెడపనులఁ జేతు • నో గోవిందా.

౬౩. తలఁపున నొక టింకొక్కటి
బలుకున వేరొకటి సేతఁ • బరువడి నాకే
వలన నివియెల్ల నొకటిగ
నలవడు తెఱ వెఱుకపడఁగ • నౌ గోవిందా.

౬౪. నావాఁడవు నీవంచన
నావాఁడనె నేనటంచు • ననిచిన వీకళ్
త్రోవ దొరంగి బెనంగితి
నీవడిఁ గృప నన్నుఁ జూడ • వే గోవిందా.

౬౫. తెలిసియుఁ దెలియక చేసితి
వలయు దుండగముల నెల్ల • వడి నీయెడ నిఁ
గొలిచెడి వారలయెడ నే
వలన నన్నుఁ గరుణఁ జూ • డవా గోవిందా.

౬౬. తిరమగు కూర్మినో వెఱవొం
దరయఁగ లేకుంట నొక్కొ • యలసి సొలసి నిఁ
శరణంచు వేడి తివ్వడి
నరువుమెయిని నన్నుఁ బ్రోవు • మా గోవిందా.

౬౭. నిరయము త్రిదివము ధరణియొ
పరమపదమొ యెచటనైన • భవదంఘ్రియుగిఁ
శరణని నెమ్మది నమ్మితిఁ
గరణత్రయశుద్ధిపూర్వ • గా గోవిందా.

౬౮. ఈకల్పంబునఁగాని మ
హాకల్పంబుననెగాని • యుండెడి నిన్నీ
లోకములెల్ల ననిన యా
స్తోకము నిను నంటకుండు • నే గోవిందా.

౬౯. సకలంబు నీవిభూతిగ
సకలమయునిగాఁగ నిన్నుఁ • జక్కఁ దెలిసి ధీ
వికలతఁ జింతిల నేటికి
యొకచేతనమునకు జగతి • నో గోవిందా.

౭౦. కలుషంబులఁ బోకారిచి
ఖలునైనను గరుణఁ బ్రోవఁ • గాఁ జాలిన నీ
పలు తెఱఁగుల మదిఁగలఁచెడి
పలుకుల నే బొగడవలెనె • బళి గోవిందా.

౨౧. లీలాత్రిపాద్విభూతుల
నేలెడి దొరవీవె కాన ♦ నెయ్యెడనైనన్
వాలాయము నిన్ దనుపగఁ
జాలిన పను లొనరఁజేయఁ ♦ జను గోవిందా.

౨౨. లీలకె పాత్రునిగా నను
వాలాయము జేయఁ దలఁతొ ♦ పరమపదమునన్
బాళిమెయి సూరివర్గము
లో లాలనఁ జేయఁ దలతొ ♦ లో గోవిందా.

౨౩. గహనంబు కర్మగతి యతి
గహనముగా జ్ఞాననిష్ఠ ♦ గహనంబులలో
గహనము ప్రపత్తినిష్ఠయు
గహనంబే జాడగలయఁ ♦ గా గోవిందా.

౨౪. పరిహారము పరిహారార్థంబొకొ
యహరహ మాత్మ నిను నిల్ప ♦ నభ్యాసం బే
వహిఁ జేయగ నగు విషయ
గ్రహాపరిభూతులగు మాకు ♦ రహి గోవిందా.

౨౫. అనుకూలపక్షమున మా
కనువగు పరికరము లెందు ♦ నరసినఁ గనరా
వనయము ప్రతికూలవిధం
బున నన్నియుఁ బరికరములె ♦ పో గోవిందా.

౨౬. మదిఁ గామక్రోధంబులు
వదలక పెనగొనఁగ నెట్లు ♦ వాలినపేర్మిన్
బదిలముగ నిలుపనగు నినుఁ
బదపడి యెఱిగింపు మొక్క ♦ వహి గోవిందా.

౨౭. గురువరుపట్టున గూరిమిఁ
బెరయింపుము నాదు మదిని ♦ వేమరు నా
గ్గురువరు దైవమ్ముగఁ గను
పరమజ్ఞానమ్ము నీవె ♦ వడి గోవిందా.

౨౮. గురువరుఁడె నాదు దైవము
గురువరుపదసేవనంబె ♦ కూర్చినధన మా
గురువరుఁడె యనుఁగుఁజుట్టము
గురువరుకన్న మఱొండు ♦ కొఱ గోవిందా.

౨౯. దైవంబులఁ దీర్థంబుల
దేవళములఁ జూచు వేడ్క ♦ దేశములంబడిఁ
బోవఁగ నేంచునె గురువరు
దైవంబుగఁ గాంచు ఘనుఁడు ♦ దా గోవిందా.

౩౦. గురువరు మనుజుగ నర్చా
హరి నుపలాత్మునిగ వైష్ణ ♦ వాగ్రణిని జాతిఁ
బెరవానిగ మదిఁ గాంచెడి
దురితాత్ములు నిరయ మందు ♦ దురు గోవిందా.

౩౧. ప్రతిపదన మొనర్చి యొకపతి
యుపచారాశంకఁ బ్రతిపద ♦ నాచరణ వారిఁ
విపరీతంబుగ నయ్యది
యుపచారంబునకు సాటి ♦ యగు గోవిందా.

౩౨. మధురకవ్యాంధ్రపూర్ణా
ద్యధిగతనిష్ఠావిశేష ♦ మలవడ మమ్మున్
మధురంబుగఁ గరుణింపుము
మధితాన్యాత్మప్రవృత్తి ♦ మతి గోవిందా.

౮౩. అలుకం బూనిన నీమది
నలుకం దీర్చి బోవ్వనేర్చు ♦ నాచార్యుఁడు దా
నలగిన నీవా కనిమది౯
గలకం దేర్పంగఁ బోవు ♦ గా గోవిందా.

౮౪. చరమార్థనిష్ఠునకు సి
వరయు దేవతాంతరంబె ♦ యనఁ దగునువుగా
గురువరుగా కొండొరు నే
వరుసనైన నతఁ డెరుంగు ♦ నే గోవిందా.

౮౫. గురువరుఁ డొనరించిన యా
పరమోపకృతిం దలంచు ♦ భవ్యతమునకే
వరుస గురు నెడసి యొండెడ
నరనిముసంబైన నిల్వ ♦ నగు గోవిందా.

౮౬. గురువరు నలరింపఁగ నీ
బరువడి నర్చించు చరమ ♦ పర్వనునిష్ఠుం
డరయఁగ గురువరు నెడ మది౯
గర మనురక్తి మెయి జెలగుఁ ♦ గా గోవిందా.

౮౭. నిను నర్చించు నిజాచా
ర్యుని కరకమలములచేత ♦ నొగి దానాచా
ర్యునిపాదసరసిజంబుల
మునుకువ నర్చించుఁగాదె ♦ మును గోవిందా.

౮౮. ఏనొనరుచు బరిచర్యలఁ
బూనిక మెయి నంచు నహము ♦ బూనియలయు నా
మానవుసపర్యయే వహి
మానుగ నలరించు నీదు ♦ మది గోవిందా.

౮౯. తావకసేవకనివహము
తో వలనుగఁ జేరి నిన్ను ♦ దోరపువేడ్కన్
సేవించుభాగధేయము
నీవై మాకొసఁగి బ్రోవ ♦ వే గోవిందా.

౯౦. తావకపాదసరోరుహ
సేవాచరణప్రవీణ ♦ చిత్తసరసిజుం
డేవలననైన నేర్చునె
కైవల్యంబనుచు బల్కఁ ♦ గా గోవిందా.

౯౧. శ్రీవరసాయుజ్యంబను
సేవధి విడనాడి నీదు ♦ సేవకు లకటా
కేవలపదమను చీకటి
బావినిఁబడ నెన్నుదురొకొ ♦ వడి గోవిందా.

౯౨. అగడితనుబద్ధ పిల్లికి
నగు నదె వైకుంఠమనిన ♦ యావహి కైవ
ల్యగతిగతజనుని గతి యని
తగఁ దెలియఁగవలయు విబుధ ♦ తతి గోవిందా.

౯౩. తావకపదసరసీరుహ
సేవైకరసానభిజ్ఞ ♦ చేతస్కులు రహిన్
కేవలపద మొకపదమని
భావింతు రభాగ్యు లెంత ♦ వడి గోవిందా.

౯౪. బాలిశుఁడైన నొకప్పుడు
వాలాయము నీదు కరుణ ♦ వడసి మనగలం
డాలీలఁ గేవలుఁడు భవ
దాలోకసుఖంబు నొలయు ♦ నా గోవిందా.

౯౫. ఆత్మావలోకనస్పృహ
నాత్మ నలయఁ జేయఁ గాని ♦ యాత్మారాముం
డాత్మారామునిగా నిను
నాత్మం దెలిసి సుఖమునందు ♦ నా గోవిందా.

౯౬. ఆత్మజ్ఞానము గల్గియు
నాత్మసుయాథాత్మ్య వేద ♦ నాలసుఁడగు నా
యాత్మజ్ఞుని యజ్ఞత కే
యాత్మ నలయకుండ ♦ నా గోవిందా.

౯౭. కైవల్యమనగ వెలితురు
తావక కైంకర్యనిత్య ♦ తాత్పరులు మహా
ర్భావన నీవది యొసఁగఁగ
భావించెద వనెడి శంకఁ ♦ బడి గోవిందా.

౯౮. నిరయంబన్నను వెఱపెసఁ
బెరయదు కైవల్యమంచు విన ♦ బెంపునసుఖా
బరువడి ధీరవరుం డా
తరతమభావంబు నరయఁ ♦ డగు గోవిందా.

౯౯. ఎంచి "సదాపశ్యంతి" య
టంచు బలుకు శ్రుతికి నర్థ ♦ మనవరతము స
భ్యాంచితవివేకవైభవుఁ
డెంచును కైవల్యపదము ♦ నెఱ గోవిందా.

౧౦౦. భక్తిప్రపత్తిసంతత
యుక్తి భగవత్కింకరత్వ ♦ యోగోచితుఁ డా
సక్తి కైవల్యసేవా
ద్యుక్తిపరిశ్రాంతి నొలయు ♦ నోకా గోవిందా.

౧౦౧. శ్రుతిశతశిరోవిభూషణ
తేందిరాక ♦ రాంబుజయోగం
బహులశరణ్యాంతర మా
శ్రితులకు భవదంఘ్రియుగము ♦ శ్రీగోవిందా.

౧౦౨. ఇంద్రియతురగంబుల ని
స్తంద్రాగతి విషయవీథిఁ ♦ దలఁపను వరదం
బు ద్రిప్ప తిరుగువడి శమ
ముం ద్రోచితి దవ్వుగాగ ♦ ఘను గోవిందా.

౧౦౩. పరమజుగుప్సితసుఖముల
బరువడి సుఖములని భ్రమసి ♦ పరులిడితి వడిఁ
బరమార్థసుఖము నెఱుఁగక
నరు వేది కడింది వెడగు ♦ నై గోవిందా.

౧౦౪. ఉమ్మలిక మొనసియైనను
గ్రమ్మర దీనున మదేమొ ♦ కాని సుస్మృతిఁ
బమ్మిన వేడుకఁ బలుమరు
ద్రిమ్మరుఁ బ్రకృతిగుణ మిట్టి ♦ దే గోవిందా.

౧౦౫. జనియించియు నాథమునీం
ద్రుని ఘనవంశంబునందు ♦ దుష్పథసంచా
రనిరతిఁ దవిలితిఁ గానగాని
నినుఁ దెలియఁగ నేరనైతి ♦ నే గోవిందా.

౧౦౬. అతిలంఘితమర్యాదుఁడ
నతిశయితేర్ష్యుఁడ వంచ ♦ నాసక్తుఁడ సం
సృతిజలధిసంతితీర్షా
మతి నిను శరణంటఁ బ్రోవు ♦ మా గోవిందా.

౧౦౭. ధర్మంబుల విడనాడితిఁ
గర్మంబులనెల్ల ద్రవ్వ • గాఁ దోలితి ని
ర్మర్మంబుగా సనాతన
ధర్మంబగు నిన్నుఁ దెలియ • దగఁ గోవిందా.

౧౦౮. శ్రీభూనీలానాయక
భాభాస్వర శంఖచక్ర • పాణీ సరసిజా
ఆభోగిభోగిభోగశ
యా భవ్యగుణాలవాల • యా గోవిందా.

౧౦౯. శతకం బేవహిఁ బలికితి
చితో నీవావలన వేడ్కఁ • జేకొని యనయం
బతులితకృప మముఁ బ్రోవుము
శ్రితవాత్సల్యాభినంద • శ్రీ గోవిందా.

గోవిందశతకము

సమాప్తము.